ప్రజాశక్తి





సోమవారం 10 ఏప్రిల్ 2023 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా

అగ్నిమాపక శాఖలో సిబ్బంది కొరత



- కృష్ణాలో 9 కార్యాలయాల్లో 55 ఫైర్‌మెన్ పోస్టులు ఖాళీ
- ఆచరణకు నోచుకోని చల్లపల్లి, కంకిపాడులో కేంద్రాల ఏర్పాటు
- గతేడాది 610 ప్రమాదాలు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

చిన్నా, పెద్ద అగ్ని ప్రమాదాలు తరుచూ జిల్లాలో ఎక్కడో ఒక చోట జరుగుతూనే ఉంటున్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 610 అగ్నిప్రమాదాలు చోటుచేసుకున్నాయి. జిల్లాలోని తొమ్మిది అగ్నిమాపక కేంద్రాలు ప్రమాదాల నియంత్రణకు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాలను ఉద్యోగులు సిబ్బంది కొరత వేధిస్తోంది. దీనికి తోడు చల్లపల్లి, కంకిపాడు ప్రాంతాల్లో నూతనంగా ఫైర్ స్టేషన్‌లు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలు దశాబ్దాలుగా ఆచరణకు నోచుకోవడం లేదు. స్టాండింగ్ ఫైర్ అడ్వయిజరీ కౌన్సిల్ ప్రమాణాల మేరకు ప్రతి 50వేల జనాభాకు ఒక అగ్నిమాపక వాహనం ఉండాలి. వాస్తవంలో అందుకు భిన్నంగా ఉంది. కృష్ణాజిల్లాలోని 25 మండలాల్లో 17.35 లక్షల మంది జనాభా ఉన్నారు. ప్రస్తుతం మచిలీపట్నం, అవనిగడ్డ,బంటుమిల్లి, గుడివాడ, హనుమాన్ జంక్షన్, పామర్రు, ఉయ్యూరు, మొవ్వ, గన్నవరంలలో అగ్నిమాపక కేంద్రాలు ఉన్నాయి. పామర్రు, గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గాల్లో మాత్రమే రెండు అగ్నిమాపక కేంద్రాలున్నాయి. ఒక్కో ఫైర్ స్టేషన్ పరిధిలో మూడులక్షల జనాభా నివాసం ఉంటున్నారు. 2010-20 సంవత్సరం నుంచి జిల్లాలో మొత్తం 2,773 ప్రమాదాలు సంభవించాయి. రూ. 78 కోట్ల 84 లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలోనే కంకిపాడు, చల్లపల్లి ప్రాంతాల్లో నూతనంగా అగ్నిమాపక కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. అయితే దశాబ్దాలు గడుస్తున్నా కార్యరూపం దాల్చడం లేదు.

సంవత్సరం	ప్రమాదాలు	ఆస్తి నష్టం(కోట్లలో)
2019-20	824	11.92
2020-21	722	4.48
2021-22	617	57.75
2022-23	610	4.69
మొత్తం	**2,773**	**78.84 కోట్లు**

వేధిస్తున్న సిబ్బంది కొరత

గత కొంత కాలంగా అగ్నిమాపకశాఖలో పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకవడం లేదు. ప్రతి ఏడాది ఖాళీల సంఖ్య పెరుగుతున్నాయి. జిల్లాలో అగ్నిమాపక శాఖలో వివిధ కేటగిరిలకు సంబంధించి 212 పోస్టులు ఉంటే అందులో 148 మంది పనిచేస్తున్నారు. 64 ఖాళీలు ఉన్నాయి. జిల్లాలో డ్రైవర్ (మిగతా 6లో)



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ

ప్రజా వ్యతిరేక, మతోన్మాద

బిజెపిని సాగనంపాలి

- ఈ నెల 14 నుండి 30వ ప్రచారయాత్రలు
- సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ

ప్రజాశక్తి-నందిగామ

ప్రజావ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద విధానాలను అవలంభిస్తోన్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ పిలుపునిచ్చారు. ఈ విధానాలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 14 నుండి 30వ తేదీ వరకు చేపట్టనున్న రాజకీయ ప్రచార యాత్రలను ప్రజలు జయప్రదం చేయాలని కోరారు. ఆదివారం నందిగామ సుందరయ్య భవన్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. ప్రతి వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయాల్సిన సమయం ఆసన్నమైందని, లేకుంటే ప్రజలందరి భవిష్యత్తు చీకటి మయమైపోతుందని అన్నారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ కూటమి అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉంటూ ప్రజల మధ్య మత విద్వేషపు చిచ్చు రాజేస్తున్నాయని విమర్శించారు. కార్పొరేట్లకు దేశసంపదను దోచి పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రశ్నించే ప్రతిఒక్కరిని నిరంకుశంగా అణిచి వేస్తున్నారన్నారు. త్యాగధనుల పోరాటాల ఫలితంగా వచ్చిన స్వాతంత్య్రం పెను ప్రమాదంలో పడిందన్నారు. దానిని కాపాడుకోవటానికి అలనాటి జాతీయోద్యమ స్ఫూర్తితో ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మోడీ అండదండలతో ఆదానీ ఏ విధంగా ప్రపంచాన్ని మోసం చేసి లక్షల కోట్లు కొల్లగొట్టారో హిడెన్‌బర్గ్ నివేదిక బట్టబయలు చేసిందని తెలిపారు. దాని మీద విచారణకు అంగీకరించకుండా ఆదానీని కేంద్ర ప్రభుత్వం వెనుకేసుకు వస్తోందన్నారు. పేదలకు, సామాన్య ప్రజలకు అండగా ఉండాల్సింది పోయి వారి మీదే మోయలేనంత భారాలను మోపుతుందన్నారు. గ్యాస్ బండ ప్రజలకు గుది బండగా (మిగతా 6లో)


మేలో బందరు పోర్టు పనులు

- శంకుస్థాపన చేయనున్న సిఎం వైఎస్ జగన్
- మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి



ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

కృష్ణాజిల్లా సమగ్రాభివృద్ధికి తోడ్పడే బందరు పోర్టు నిర్మాణ పనులను మే మొదటివారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రారంభించబోతున్నారని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి చెప్పారు. మచిలీపట్నంలోని తన కార్యాలయంలో ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. బందరు పోర్టు నిర్మాణానికి సంబంధించి అన్ని అనుమతులు లభించడంతో పాటు రుణ మంజూరు సైతం జరిగిందన్నారు. మే నెల మొదటి వారంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా పోర్టు పనులను ప్రారంభించనున్నట్లు ఎంపీ చెప్పారు. పరిశ్రమల ఏర్పాటుతో స్థానికులకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పోర్టుకు పర్యావరణ అనుమతులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మచిలీపట్టణంలోని ఓడరేవు నిర్మాణానికి అవసరమైన పర్యావరణ అనుమతులను కేంద్ర పర్యావరణ, అటవీ, క్లైమేట్ చేంజ్ మంత్రిత్వశాఖ సైతం మంజూరు చేసిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్, గ్రీన్ ఫీల్డ్ నాన్ మేజర్ పోర్ట్ నిర్మాణం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతులమీదుగా పనులు ప్రారంభించనున్నారని చెప్పారు. ఈ ప్రాంత వాసుల చిరకాల స్వప్నం పోర్ట్ నిర్మాణంనకు సంబంధించి ఒక మైలు రాయిగా చెప్పుకోవచ్చునన్నారు. 35 మిలియన్ మెట్రిక్ టన్స్ పర్ యాన%శీ% (ఎంఎంటిపిఏ) కార్గో హ్యాండ్లింగ్ కోసం ఫేజ్ -1 లో నాలుగు బెర్తులు, ఫేజ్ -2 లో 80.97 ఎంఎంటిపిఏ కార్గో హ్యాండ్లింగ్ కోసం మరో 12 బెర్తుల నిర్మాణం, మొత్తం 16 బెర్తులతో 115.97 ఎంఎంటిపిఏ కార్గో హ్యాండ్లింగ్ చేసే విధంగా ప్రణాళికలు తయారు చేయగా అన్ని అనుమతులు మంజూరయ్యాయని చెప్పారు. పోర్టుకు అవసరమైన 2,935 ఎకరాలను ఇందులో 225 ఎకరాలు రోడ్లు, రైలు కనెక్టివిటీ కోసం 155 ఎకరాలు, డ్రెడ్జింగ్ ఆన్ ల్యాండ్ సైడ్ కేటాయించారన్నారు. సుమారుగా 3.5 కిలో మీటర్ల తీరప్రాంతంలో ఓడరేవు నిర్మాణం జరుగుతుందని ప్రాథమిక దశలో 80 వేలు డేడ్ వేట్ టన్నేజ్ వేజల్స్‌ను కూడా అనుమంతించే స్థాయిలో పోర్ట్ నిర్మాణం జరగనుందన్నారు. పోర్ట్ మొదటి దశను రూ.5155.73 కోట్లు, రెండో దశ రూ6308.16 కోట్లు, మొత్తం (మిగతా 6లో)



రంజాన్ వేళలు

వారం		వేళలు
సోమవారం	ఇఫ్తార్	6.40
మంగళవారం	సహరి	4.45

గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి

వియంసి ఎస్ఇ రామమోహన్‌రావు

ప్రజాశక్తి-విజయవాడ: నిధులు లభ్యత ఆధారంగా విజయవాడ నగరంలో పలు ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయని, వీటన్నింటినీ నిర్దేశించిన గడువులోగా పూర్తి చేస్తామని వియంసి ఎస్ఇ (ప్రాజెక్ట్సు) కె.రామమోహన్‌రావు పేర్కొన్నారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల గ్రాంట్లు, ఇతర నిధులు, నగరపాలక సంస్థ జనరల్ ఫండ్‌తో విజయవాడ సిటీ లుక్ వచ్చే విధంగా పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే కొన్ని ప్రాజెక్టుల పనులు జరుగుతుండగా, మరికొన్ని ప్రాజెక్టుల పనులు ప్రారంభమవుతున్నాయన్నారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ఆయన 'ప్రజాశక్తి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.



ప్రశ్న: విజయవాడ నుంచి గన్నవరం రూట్‌లో కారిడార్ నిర్మాణ పనుల పరిస్థితిని వివరించగలరు?

జవాబు: విజయవాడ సిటీ లుక్ వచ్చే విధంగా ఈ కారిడార్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. నగర కమిషనర్ పర్యవేక్షణలో ఇంజినీరింగ్ అధికారులు వీటిని పూర్తి చేయడం జరుగుతుంది. విజయవాడ రూరల్ రామవరప్పాడు నుంచి నిడమానూరు వరకు రహదారికిరువైపుల ఉన్న ఫుట్‌పాత్‌లను టైల్స్‌తో అభివృద్ధి పరచడం జరుగుతుంది. ఐదు కిలోమీటర్ల పొడవున జరగాల్సిన పనులు ప్రస్తుతం రెండున్నర కిలోమీటర్ల పొడవున ఈ పనులు ప్రస్తుతం జరిగాయి. మిగిలిన పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. గవర్నమెంట్ గ్రాంట్‌కు సంబంధించిన రూ.9.50 కోట్ల నిధులతో ఈ పనులు చేపట్టడం జరిగింది. ఈ ప్రాజెక్టు పూర్తి చేసే క్రమంలో అడ్డంకిగా ఉన్న ఆక్రమణలను తొలగిస్తూ ఫుట్‌పాత్‌లను అభివృద్ధి చేయడం జరుగుతుంది. అవసరమైన చోట వర్కర్స్ సంఖ్యను పెంచేసి పనులు చేయించడం జరుగుతుంది. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గత అక్టోబర్ మాసంలో ప్రారంభమైన ఈ పనులు ఈ మాసంలో పూర్తి చేయాల్సి ఉంది.



రామమోహన్‌రావు


ప్రశ్న: ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సింగ్‌నగర్ ఐకానిక్ పార్కు పనుల పరిస్థితి ఏమిటి?

జవాబు: సింగ్‌నగర్ ఏరియాకే "ఐకాన్"గా గుర్తింపు తేచ్చే ఈ ఐకానిక్ పార్కు నిర్మాణ పనులకు నగరపాలక సంస్థ (మిగతా 6లో)

జగ్గయ్యపేటలో 'మా నమ్మకం నువ్వే జగన్'

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : స్థానిక 11వ సచివాలయం 23వ వార్డు మంగలి బజార్ జెండా చెట్టు నందు ఆదివారం మా భవిష్యత్తు నువ్వే జగన్ నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పట్టణ సచివాలయలల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్ర, కౌన్సిలర్లు దువ్వల రామకష్ణ, వట్టెం మనోహర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ మస్తాన్, సచివాలయ కన్వీనర్ కనిగిరి సుబ్బారావు వార్డులో పర్యటించి వారికి అందుతున్న సంక్షేమ పథకాల వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గహ సారథులు షేక్ అజ్మథ్, గౌస్, స్థానిక నాయకులు బజార్ రాంబాబు, నాగరాజు, గడ్డం శ్రీకాంత్, కనిగిరి భాను, ఇర్ఫాను, షబ్బీర్, జను, షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - వత్సవాయి :** మండలంలోని భీమవరం గ్రామంలో జగ్గయ్యపేట నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ రన్ హుస్సేన్ సారథ్యంలో గ్రామ ప్రముఖ నాయకులు గుండం రంగారెడ్డి నేతత్వంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రన్ హుసేన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వంలో లేనివిధంగా మైనార్టీలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని పేర్కొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలకు ఎటువంటి అవకాశాలను కల్పిస్తున్నాయి.. మైనార్టీల ఐక్యత, ఆవశ్యకతను వివరించారు. అదేవిధంగా రాష్ట్ర సంక్షేమ ఫలాలు ఏ విధంగా అందుతున్నాయి అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు... ఈ కార్యక్రమంలో షేక్ ఇమామ్ అలీ, పెద్ద హుస్సేన్, నబి షరీఫ్, అబ్దుల్లా, కో ఆప్షన్ ఎంపీటీసీ ఎస్ డి హుసేన్, నాగుల్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గంపలగూడెం :** గత మూడేళ్లుగా గ్రామాల్లో జరుగుతున్న అభివద్ధిని చూసి ఓటేయండి అని మండలంలోని గొల్లపూడి గ్రామ పిఎసిఎస్ అధ్యక్షుడు పొట్రు శశాంక్, సర్పంచ్ పొత్రు వెంకటలక్ష్మిలు కోరారు. ఆదివారం మధ్యాహ్నం గ్రామంలో జగనన్న జగనన్న నీవే మా నమ్మకం కార్యక్రమాన్ని నిర్వహించారు .సంబంధిత పోస్టర్లను అంటిస్తూ, చేసిన అభివద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు, వాలంటీరీలు, గృహసారథులు సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.


జగ్గయ్యపేటలో...


గంపలగూడెంలో...

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-కంచికచర్ల: కుటుంబ కలహాలు నేపథ్యంలో ఒక వ్యక్తి ఉరివేసుకుని మతి చెందిన సంఘటన మండలంలోని గండేపల్లి గ్రామంలో ఆదివారం జరిగింది. గ్రామానికి చెందిన బొక్కా శ్యాంసోన్ (26) ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉదయం 6 గంటల ప్రాంతంలో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. మతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు శ్యాంసోన్ మతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం నందిగామ మార్చురీకు తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు.

వృద్ధులకు పాదరక్షలు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : శ్రీ గురుదమ్ వ్యవస్థాపకులు గురూజీ గెంటేల వెంకటరమణ సూచనతో శ్రీ శివానంద సద్గురు సేవా సమితి ఆధ్వర్యంలో అనాధ వద్ధులకు నిత్య అన్నదానం నిర్వహణ కార్యక్రమానికి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం 240 మంది వద్ధులకు పాదరక్షలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివానంద సద్గురు సేవా సమితి సభ్యులు గూడూరు నాగభూషణం, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఓరా మెమరీ పరికరాల ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడఅర్బన్ : అన్వీ సిస్టమ్స్ ద్వారా అధునాతన ఓరా మెమరీ, ఎన్వీఎంఈ స్టోరేజ్ పరికరాలను ఆవిష్కరించినట్లు సంస్థ సహ వ్యవస్థాపకులు, సీఈవో ఉదయ్ కిరణ్ కొణతాల తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన వివరాలను తెలిపారు. అదునాతన ఉత్పత్తులు అసమానమైన పనితీరు, మెరుగైన సామర్థ్యం, అధిక కాలం మన్నికకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచాయని తెలిపారు. డేటా సెంటర్‌లు, ఎంటర్‌ప్రైజెస్ అప్లికేషన్ల వరకు విభిన్నంగా వినియోగదారుల అవసరాలను తీర్చడానికి తమ సంస్థ గ్రాఫేన్ టెక్నాలజీ ద్వారా వినూత్న ఉత్పత్తులను తీసుకువస్తున్నామని తెలిపారు.

శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : అమెరికా నాసా ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ లో భాగంగా శ్రీ చైతన్య స్కూల్ జగ్గయ్యపేట విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపారు. ఈ కాంటెస్ట్ లో ప్రపంచవ్యాప్తంగా ఎంపికైన 138 ప్రాజెక్టుల్లో 89 ప్రాజెక్టులు మనదేశం నుంచి రాగా ఇందులో జగ్గయ్యపేట శ్రీ చైతన్య ఐ- టర్న్ (శాశ్వతంగా లేదా నిత్యం) స్పేస్ వాటర్ విభాగంలో సాధించారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇ.జి.యమ్. మురళీకృష్ణ,ఆర్.ఐ. టి. వినోద్, ప్రిన్సిపల్ కొనకంచి లావణ్య, అకడమిక్ కో-ఆర్డినేటర్ ప్రసాద్, డీన్. వి.కృష్ణ, నాసా ఇంచార్జ్ నరసింహారావు పాల్గొన్నారు.

ఘనంగా వసంత జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- మైలవరం : స్థానిక శాసనసభ్యులు వసంత వెంకటకష్ణ ప్రసాద్ జన్మదిన వేడుకలు ఆదివారం మైలవరంలో ఘనంగా నిర్వహించారు. లక్కిరెడ్డి బాల్‌రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల నుండి ర్యాలీగా స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. కార్యకర్తలు అభిమానులు మధ్య కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు వసంతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం, జి కొండూరు, మైలవరం, ఇబ్రహీంపట్నం మండలాలకు చెందిన. ప్రముఖులు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.



చంద్రబాబు పర్యటనను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-విజయవాడరూరల్ : ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి కష్ణాజిల్లాకు విచ్చేయుచున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ విజయవాడ రూరల్ మండల విస్తత సమావేశం తీర్మానించింది. సమావేశం ఆదివారం ప్రసాదంపాడులో జరిగింది. ఈనెల 12 న మచిలీపట్నం రోడ్ షో, బహిరంగ సభ,13 న గుడివాడలో రోడ్ షో, బహిరంగ సభ,14 న గుడివాడలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటున్నందున గుడివాడలో జరిగే బహిరంగ సభ కూడా జయప్రదం చేయాలని గన్నవరం నియోజకవర్గ సహాయ కో- ఆర్డినేటర్ బచ్చుల సుబ్రహ్మణ్యం కోరారు. ఈ సమావేశం లో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిరుమామిళ్ళ సూర్యం,రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి గూడవల్లి నరసింహరావు, సీనియర్ నాయకులు బొప్పన హరికష్ణ,జిల్లాపార్టీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి బాబురావు, దండు సుబ్రమణ్యం రాజు,వాణిజ్య విభాగ నాయకులు అద్దేపల్లి సాంబశివరావు, రూరల్ మహిళా అధ్యక్షురాలు నెక్కంటి శ్రీదేవి,గన్నవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పరుచూరి నరేష్,పరిటాల గణేష్,గంపా శ్రీనివాస్ యాదవ్,లంకపల్లి యోగేశ్వరవు,గుంటక సుబ్బారెడ్డి , తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టిడిపి నాయకులు

అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణ పురపాలక సంఘ పరిధిలో బంగారుపేటలో అనధికారికంగా కొంతమంది భవన నిర్మాణాలు చేపడుతున్నట్లుగా ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ నాగ మల్లేశ్వరరావు ఆదివారం పట్టణ ప్రణాళిక అధికారి, టౌన్ సర్వేయర్ మరియు వార్డు సచివాలయ కార్యదర్శి లకు ఆదేశాలు జారీ చేశారు. వెంటనే సంబంధిత భవన నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ఇసుక, కంకర మరియు ఇతర భవన నిర్మాణ సామాగ్రి వీధులలో వేసి రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్న భవన నిర్మాణదారులకు వెంటనే నోటీసులు జారీ చేసి వారి నుండి అపరాధ రుసుము వసూలు చేయాలన్నారు

42వ డివిజన్‌లో 'ఇంటింటికీ జనసేన'

ప్రజాశక్తి-భవానీపురం : స్థానిక 42వ డివిజన్‌లో ఆదివారం ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వం కార్యక్రమం 42వ డివిజన్ అధ్యక్షులు తిరపతి సురేష్ అనూష ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భవానీపురం ప్రియదర్శిని కాలనీలో జనసేన నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ పర్యటించినారు. ఇంటింటికి కరపత్రాలు పంచుతూ స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన వివిధ డివిజన్‌ల నాయకులు పగడాల సుబ్బారావు , ఆవుల ప్రసాద్, రామచంద్ర రావు డివిజన్ అధ్యక్షులు కొరగంజి వెంకటరమణ, రెడ్డిపల్లి గంగాధర్, సిగానంశెట్టి రాము, పొట్నూరి శ్రీనివాసరావు, మల్లెపు విజయలక్ష్మి ,తమ్మిన లీలా కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

పెండ్యాలలో రంజాన్ తోఫా పంపిణీ



ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల మండలం పెండ్యాల గ్రామంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. గ్రామానికే చెందిన జేఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ముస్లీం సమాజానికి నిత్యావసర వస్తువులు, చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ, పెండ్యాల గ్రామంలో పేద ముస్లింలకు 260 మందికి నిత్యావసర వస్తువులు, 100 మంది మహిళలకు చీరెలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అల్లాహ్ దయవల్ల కార్యక్రమం సజవుగా జరిగిందన్నారు. పవిత్ర రంజాన్ మాసం లో ఉపవాస దీక్షలు చేసే పేద బడుగు ముస్లిం లకు రంజాన్ తోఫా పేరుతో నిత్యావసర సరుకుల అందజేయటం అభినందనీయమన్నారు..

రేపటి ధర్నాను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ మునిసిపల్ కార్మికులకు సంబంధించి పి.ఎఫ్‌లో జరుగుతున్న అవకతవకలను నివారించి, తగిన న్యాయం చేయాలని కోరుతూ కృష్ణలంక పి.ఎఫ్ ఆఫీసు వద్ద మంగళవారం జరిగే ధర్నాలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ (సిఐటియు) యూనియన్ నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్ పిలుపు నిచ్చారు. స్థానిక గవర్నర్‌పేటలోని శ్రీశ్రీ భవన్‌లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు సంబంధించిన పి.ఎఫ్ ఖాతాల్లో కార్మికుల వద్ద నుంచి వసూలు చేస్తున్న డబ్బు జమ కావడం లేదని,దీంతో కార్మికులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడ నగరంలో పనిచేస్తున్న మున్సిపల్ ఆప్కాస్ కార్మికుల పిఎఫ్ సమస్యలు వర్ణాతీతంగా ఉన్నాయన్నారు. వీఎంసిలో 4,000 మంది కార్మికులు పనిచేస్తున్నారని, అయితే ప్రతి నెల వారి వేతనంలో నుంచి ఎఫ్ డబ్బులను కట్ చేస్తున్నప్పటికీ... లోను సదుపాయం కోసం కార్మికులు నానా అవస్థలు పడక తప్పడం లేదని అన్నారు. కార్మికులకు సంబంధించిన డబ్బులను వారికి ఇవ్వడానికి రకరకాల సాకులు చెబుతూ అధికారులు ఇబ్బందులకు గురి చేయడం పరిపాటిగా మారిందన్నారు. ఇప్పటిక యినా పీఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి కార్మికుడికి వెంటనే డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డేట్ అఫ్ బర్త్ లో తప్పు పడిందని, ఆధార్ కార్డులో తప్పు పడిందని, పిఎఫ్ కార్డులో తప్పు పడిందని ,పుట్టిన తేదీ తప్పులు ఉన్నాయని, ఇలా రకరకాల తప్పులు ఉన్నాయని కుంటిసాకులు చూపిస్తూ వాటిని సరిచేసి ఇవ్వాలంటే రూ. 15 వేల వరకు ప్రతి కార్మికుడి దగ్గర నుంచి దళారుల రూపంలో వసూలు చేస్తున్నారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి దళారీ వ్యవస్థను కార్పొరేషన్ అధికారులు అరికట్టాలని డిమాండ్ చేశారు. చదువు లేక ఎవరి దగ్గరికి వెళ్తే పనులు అవుతాయని కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడక తప్పడం లేదన్నారు. కార్పొరేషన్ అధికారులు పీఎఫ్ ఖాతాలో ఏ తప్పులు ఉన్నా సరి చేయాలని కోరారు. కార్మికుల సమస్యలపై జరిగే ధర్నాలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. .ఈ సమావేశంలో నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.ప్రవీణ్,నగర సహాయ కార్యదర్శి సీలం దాస్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టి.ప్రవీణ్

వంతెన నిర్మాణానికి శ్రీకారం

ప్రజాశక్తి- గన్నవరం(జంక్షన్) : బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో ముస్లిం సోదరులు ఈద్గ వద్ద కు వెళ్లేందుకు వీలుగా ఏర్పాటు చేసే వంతెనకు ఆదివారం ముస్లిం పెద్దలు, వైసీపీ నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి కోడే బోయిన బాబి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా కాల్వ దాటి ఇద్గాకు వెళ్లేందకు ముస్లీంలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఇటీవల గ్రామంలో నిర్వహించిన గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ ను గ్రామ ముస్లీం పెద్దలు కలిసి సమస్యను వివరించారని తెలిపారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వంశీ తన సొంత నిధులతో వంతెన నిర్మిస్తానని హామీనిచ్చారని చెప్పారు. ఎమ్మెల్యే వంశీ సూచనల మేరకు అతి పవిత్రమైన రంజాన్ మాసం వంతెన నిర్మాణానికి గ్రామ ముస్లీం సంఘ పెద్దలు , వైఎస్సార్ సిపి శ్రేణులు కలిసి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించటం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే వంశీ తన సొంత నిధుల్ను సుమారు 3లక్షల రూపాయలు నిధులతో వంతెనను నిర్మించనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నందమూరి కష్టప్రసాద్ గ్రామపార్టీ కన్వీనర్ గూడవల్లీ రత్నసుధాకర్, జిల్లా కార్యదర్శి కోడేబోయిన బాబీ, అత్మూరి బాలాజీ, పిఏసిఎస్ ఛైర్ పర్సన్ అల్లాడి ధెరిస్సా ఎంపిటిసి దూసరి నిర్మల, మండంల ఎస్సీ సెల్ నాయకులు తోమ్మంద్రు రమేష్, మోర్ల అంజనేయులు, గండి చిన్నారావు, శిలువురాజు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న పెద్దలు



శంకుస్థాపనలో పాల్గొన్న ఎంపి బాలశౌరి, ఎంఎల్ఎ కొడాలి నాని

కమ్యూనిటీ హాలు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తుందని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలచౌరి అన్నారు. మండలంలోని అంగలూరు గ్రామంలో 32 లక్షలతో ఎస్సీ ఏరియాలో కమిటీ హాల్ నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రలో ఏ ప్రభుత్వం చేయలేని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జగన్ ప్రభుత్వం చేస్తుందని వివరించారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ముఖ్యంగా పరిపాలన చేస్తున్నామని అన్నారు. పార్టీలకతీతంగా ప్రతి సంక్షేమ పథకాన్ని అన్ని వర్గాల వారికి అందిస్తున్నామని తెలిపారు. అనంతరం ఎన్ఆర్ఈజీఎస్ 40 లక్షల నిధులతో అంగలూరు సచివాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు. అలాగే జిల్లా పరిషత్ 10 లక్షలు, పంచాయతీ 6.60 లక్షల నిధులతో మైక్రో ఫిల్టర్ ను ప్రారంభించారు. అనంతరం ఎంపీ బాలశౌరిని గ్రామస్తులు దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ నియోజకవర్గ ఎమ్మెల్యే కొడాలి నాని, వైయస్సార్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి దుక్కిపాటి శశిభూషణ్ ,ఎంపీపీ కొడాలి సురేష్, గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం పాలేటి చంటి, గ్రామ సర్పంచ్ మేడేపల్లి రవికుమార్, పిఏసిఎస్ అధ్యక్షులు దుగ్గిరాల శేషుబాబు, ఉప సర్పంచ్ త్రిపురనేని సురేష్, పంచాయతీ కార్యదర్శి ఎలీషా రావు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



వచన కవితకు ఆధునికతను అద్దిన 'అద్దేపల్లి'


ప్రజాశక్తి-గుడివాడ : వచన కవితకు ఆధునికతను అద్దిన సాహితీ వేత్త అద్దేపల్లి రామమోహన్‌రావు చిరస్మరణీయుడని పట్టణ సాహితీ స్రవంతి ప్రధాన కార్యదర్శి జి.మాల్యాద్రి కొనియాడారు. శనివారం రాత్రి సుందరయ్య భవన్‌లో సుప్రసిద్ధ కవి సాహితీ విమర్శకులు డాక్టర్ అద్దేపల్లి రామమోహనరావు సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కవి, రచయిత వసుధ బసవేశ్వరరావుతో కలిసి మాల్యాద్రి మాట్లాడుతూ అద్దేపల్లి మంచి కవిగా విశ్లేషకుడిగా విమర్శకుడి గానే కాకుండా యువకవులను ప్రోత్సహించడంలో అందరికన్నా ముందుంటారన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో జరిగిన సాంస్కృతిక విధ్వంసాన్ని ఎదురొడ్డి ఖండిస్తూ కవిత్వం రాసిన ఏకైక కవి అద్దేపల్లి అని ప్రశంసించారు. సాహిత్య ప్రచారం కోసం ఆయన ఉభయ తెలుగు రాష్ట్రాలలో విస్తతంగా నిరంతరం పర్యటిస్తూ సాహితీ సంచారిగా పేరు పొందారన్నారు. అద్దేపల్లి రాసిన పలు గ్రంథాలను గజల్సను సభకు వక్తలు పరిచయం చేశారు. సభ్యులు లంకా సురేంద్ర, వంగిపురపు వీరరాఘవాచారి, కష్ణకిషోర్, నవీన్‌కుమార్, అవిర్నేని వెంకటేశ్వరరావు, రూప పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్లో 'స్పందన'

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లా మచిలీపట్నం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10 గంటల 30 నిముషాల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా శాఖల ఉన్నతాధికారులు ఉదయం 10 గంటలకు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. డివిజన్, మండల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం నిర్వహి స్తారని, ప్రజలు తమ అర్జీలను మండల, డివిజన్ స్థాయి లోనూ సమర్పించ వచ్చునని కలెక్టర్ తెలిపారు.

విద్యా, వైద్యంతో పేదలకు అండగా జగన్ : ఎంపి

ప్రజాశక్తి-గుడివాడ : దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో జగన్‌మోహనరెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత విద్యా, వైద్యం ప్రతి పేదవాడికి ఉచితంగా అందుతున్నాయని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి అన్నారు. ఆదివారం స్థానిక గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వృద్ధుల విభాగం వార్డును, నూతనంగా ఏర్పాటు చేసిన లిఫ్టును మాజీ మంత్రి, స్థానిక ఎంఎల్ఎ కొడాలి శ్రీవెంకటేశ్వరరావుతో కలిసి మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు బాలసౌరి ప్రారంభం చారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో అయన మాట్లాడుతూ ప్రతి పేదవానికి వైద్యం అందాలనే ఆలోచనతో కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్య శ్రీ పథకాన్ని, ఫీజు రియంబర్స్మెంట్ ప్రవేశ పెట్టారని అన్నారు. నేడు జగన్‌మోహనరెడ్డి ముఖ్య మంత్రిగా వాటిని కొనసాగిస్తు ప్రతి కుటుంబానికి అసరాగా నిలిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటి ఛైర్మన్ ఎం.వి నారాయణరెడ్డి, అసుపత్రి సూపరెంట్ ఇందిరాదేవి, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, నాయకులు మండలి హనుమంతరావు, పాలేటి చంటి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపి బాలశౌరి



ఉచిత మధుమేహ వైద్య శిబిరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనంలో ఆదివారం ఉచిత మధుమేహ వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. లైన్ కొసరాజు బాపయ్య చౌదరి, యన్ గంగాధరరావు, వి రామకష్ణ ల సహకారంతోఏర్పాటు చేసిన మధుమేహవ్యాధి శిబిరం లో 120మంది రోగులకు డాక్టర్ రజని వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో లయన్ సభ్యులు వైపిసి ప్రసాద్, సిహెచ్. రాజా, సిహెచ్. బాలాజీ, సుజాత, పరందామయ్య, జాస్తి సుబ్రహ్మణ్యేశ్వరరావు, బొర్రా నాగేశ్వరావు, పి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కొండాలమ్మ దేవస్థానానికి యాత్రికుల రద్దీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనానికి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకున్నారు. సుమారు 20 వేల మంది భక్తులు అమ్మవారికి పాల పొంగళ్ళు సమర్పించి వారి వారి మొక్కుబడులను తీర్చుకున్నారు. దేవస్థానం ధర్మకర్తల మండలి ఛైర్మన్ శేషం గోపి, కార్య నిర్వహణ అధికారి సురేష్ బాబు భక్తులకు ఎలాంటి సౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చేశారు.





మందపాకలలో 'ఇదేం కర్మ'

ప్రజాశక్తి-కోడూరు : రాష్ట్ర అభివృద్ధి నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మందపాకల గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతంలో చేసిన అభివృద్ధి గురించి, ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యం గురించి ఇంటింటికి తిరుగుతూ వివరించారు. ఈ కార్యక్రమంలో కాగిత రామారావు, మద్దూరి కాంతారావు, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, ఉప్పాల పోతురాజు స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్ర రాజేశ్వరరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి -తిరువూరు : స్థానిక సుంకర వీరభద్రరావు భవనం లో చంద్ర రాజేశ్వరరావు 29వ వర్ధంతిని సీపీఐ నాయకులు ఆదివారం నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా రాజేశ్వ రరావు జీవిత విశేషాలను నాయకులు కొనియాడారు. ఈకార్యక్ర మంలో అపార్టీ నియోజకవర్గ కార్యదర్శి నాగుల్ మీ రా, జిల్లా కార్యవర్గ సభ్యుడు తూము కష్ణయ్య , వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వర రావు, సీనియర్ పసుపులేటి వెంక య్య, పట్టణ కార్యదర్శి కొత్తపల్లి సుంద రరావు, సహాయ కార్యదర్శి ఉదయ్ ,ఎస్.కె.సుభాని, అయినాల ముత్తయ్య బాణాల అశోక్, పల్లపు మురళి, తది తరులు పాల్గొన్నారు.

'అమృతవాహిని' వాహనం ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం (జంక్షన్) : అభయాంజనేయ స్వామి దేవస్థానం, మమతల పందిరి ఫేస్ గ్రూపు, తపన ఫౌండేషన్ సంయుక్తంగా పేదవారి కడుపునింపే అమతవాహిని ఉచిత ఆహార పంపిణీ వాహనాన్ని తపన ఫౌండేషన్ ఛైర్మన్ తపన చౌదరి ఆదివారం ప్రారంభించారు. కాకాని కల్యాణ మండపం వద్ద మమతల పందిరి గ్రూపు సభ్యులు సొంత ఖర్చులతో అదిత్య దివ్యాంగులు పిల్లలకు అన్నదానం చేశారు. అనంతరం మమతల పందిరి గ్రూపు సభ్యులంతా కలిసిన ఆర్టీసీ బస్టాండ్ వద్ద 200 మంది ఉచిత అన్నదానం చేశారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం.. ఆకలితో అలమటించే వారికి పట్టేడన్నం పెడితే వారిలో కలిగే సంతోషం వెలకట్టలేనిదని తపన ఫౌండేషన్ అధినేత తపన చౌదరి అన్నారు. ఉచిత ఆహర పంపిణీ శ్రీకారం చుట్టిన మమతల పందరి వ్యవస్థాపకులు లంక రమేష్, గ్రూపు సభ్యులను అభినందిస్తూ వారు సమాజహితం కోసం చేపట్టిన అమతవాహిని ఆహర పంపిణీ విజయవంతంగా సాగాలని తపన చౌదరి అకాంక్షించారు. అమతవాహిని పేరుతో ఉచిత ఆహర పంపిణీ చేపట్టాలని ఎప్పటి నుంచో చేయాలని తలంపుతో ఉన్నామని మా కల సాకరమైనందకు సంతోషంగా ఉందని మమతల పందరి వ్యవస్థాపకులు లంక రమేష్ అన్నారు. మొబైల్ ఫుడ్ వ్యాన్ ద్వారా నిరంతరాయం పేదలకు, అనాధలకు దివ్యాంగులకు ఆహార పంపిణీ ఇక నుంచి నిరంతరాయంగా కార్యక్రమం కొనసాగుతోందని స్పష్టం చేశారు. అమతవాహిని వాహనంతో అహారం పాటు హెల్త్ కిట్లు పంపిణీ చేయనున్నట్లు లంక రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తపనచౌదరి, వీరమాచినేని సత్యప్రసాద్, వడ్డిల్లి లక్ష్మీ , యనమదల రమేష్ , కడియాల విజయలక్ష్మీ, మానవత కోటేశ్వరరావు, కాజా చక్రధర్ రావు, మొవ్వా వెంకటేశ్వరరావు, కుమార్ పెరుమాళ్ల, కంపసాని కొండలు , మెదేపూడి రామ్మోహనరావు , స్టింక్ రింగ్ రింగ్ బాషా, బొత్సా శేఖర్ , బొర్రా శాంతి తదితరులు పాల్గొన్నారు.



వాహనాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

గ్రామాలు, పట్టణాల్లో భూముల రీసర్వే

● మిగిలిన ధాన్యం సేకరణకు నివేదిక ● ప్రజాశక్తి ఇంటర్వ్యూలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజితాసింగ్

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో భూముల రీ సర్వే పనులు సాగుతున్నాయని కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజితాసింగ్ తెలిపారు. దీనిలో భాగంగానే అత్యధిక గ్రామాల్లో భూ రికార్డుల స్వచ్ఛీకరణ పూర్తయి ందని వివరించారు. రీ సర్వే పూర్తయిన గ్రామాల్లోని రైతులకు భూ హక్కు పత్రాల పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో గ్రామాలు, పట్టణాల్లో జరుగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియ గురించి ఆమె ప్రజాశక్తికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో వివరించారు.

ప్రశ్న: భూ రికార్డుల స్వచ్ఛీకరణ పూర్తయ్యిందా?

జవాబు: భూమలు రీ స ర్వేకు ముందు ల్యాండ్ రికార్డులు ప్యూరిఫికేషన్ పూర్తి చేయాలి. జిల్లాలో 502 రెవెన్యూ గ్రామాలకుగానూ 405 గ్రామాల్లో ల్యాండ్ రికార్డుల స్వచ్ఛీకరణ (పివోఎల్ఆర్) పూర్తయ్యింది. ఈ ప్రక్రియలో భాగంగా ఆయా గ్రామాల్లోని రెవెన్యూ రికార్డులను ఆన్‌లైన్ చేశారు. రికార్డులను క్షేత్రస్థాయిలో భూముల యజమానుల వివరాలను తెలుసుకునేందుకు భూముల రీ సర్వే ప్రక్రియ మొదలవ్వని 269 గ్రామాల్లో ఫీల్డ్ లెవెల్ రికార్డుల స్వచ్ఛీకరణ (ఎఫ్‌పివో ఎల్ఆర్) జరుగుతోంది.





ప్ర : జిల్లాలో భూముల రీ సర్వే ఎలా జరుగుతోంది?

జ: జగనన్న భూ హక్కు- శాశ్వత భూ రక్ష పథకంలో భాగంగా జరుగుతున్న భూముల రీ సర్వేను 2023 డిసెంబర్ చివరి నాటికి భూముల పూర్తి చేయాల్సి ఉంది. దీనికి అనుగుణంగా రీ సర్వే పూర్తి చేయడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాం. కీలకమైన డ్రోన్ ఫ్లయింగ్ పూర్తి కావచ్చింది. 502 రెవెన్యూ గ్రామాల్లో 415 గ్రామాల్లో పూర్తయింది. మొదటి దశలో 100 గ్రామాల్లో భూముల రీ సర్వే పూర్తయింది. రెండో దశలో ఏప్రిల్ నెలాఖరుకు మరో 60 గ్రామాల్లో సర్వే పూర్తి చేస్తాం.

ప్ర: జిల్లాలో భూ హక్కు పత్రాలు ఎందరికి ఇచ్చారు?

జ: సర్వేలో భూముల విస్తీర్ణం తగ్గినట్లు కొన్ని గ్రామాల్లో రైతుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. రెవెన్యూ యంత్రాంగం వీటిని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తోంది. మొదటి దశలో సర్వే పూర్తయిన గ్రామాల్లోని భూములకు రీ సర్వే నంబర్ల స్థానంలో ల్యాండ్ పార్సిల్ మ్యాప్‌లు (ఎల్‌పిఎంలు) కేటాయించాం. మొదటి దశలో రీ సర్వే పూర్తయిన గ్రామాలకు సంబంధించి 29,587 మందికి భూ హక్కు ప త్రాలు వచ్చాయి. వాటిలో 20, 944 మందికి 70. 79 శాతం హక్కుపత్రాల పంపిణీ పూర్తయ్యింది. మిగిలిన 8,643 మందికి త్వరలోనే పంపిణీ చేస్తాం.

ప్ర: గ్రామాలు, పట్టణాల్లోని నివాస ప్రాంతాల్లో సర్వే ఎలా జరుగుతోంది?

జ: కేంద్ర ప్రభుత్వ స్వమిత్వా కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఐదు గ్రామాల్లో నివాస ప్రాంతాల్లో రీ సర్వే పూర్తయింది. పట్టణ ప్రాంతాల్లో తొలుత వైఎస్సార్ తాడిగడప మున్సిపాల్టీలో రీ సర్వే జరుగుతోంది.




సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

మంచినీటి కనెక్షన్లు తొలగించడం దుర్మార్గం : సిపిఎం

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్ : 64వ డివిజన్ కండ్రిక ప్రాంతంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు సిపిఎం ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం పర్యటించారు. ఈసందర్భంగా స్థానికులు అనేక సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. కండ్రికలో కమ్యూనిటీ హాల్ వెనుక ప్రాంతంలో మూడు ప్లాట్లకు మంచినీటి కనెక్షన్‌లు కట్ చేయడంపై వారు ఆవేదన వ్యక్తం చేశ్యారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె. దుర్గారావు మాట్లాడుతూ వేసవి ప్రభావం పెరుగుతుందని, ఎండల తీవ్రత ఎక్కువౌతున్న సమయంలో ఇంటిపన్ను, నీటిపన్ను కట్టలేదని మంచినీటి కనెక్షన్ కట్ చేయడం అత్యంత దుర్మార్గం అన్నారు. ఇప్పటికైనా తొలగించిన కనెక్షన్లు వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో సిపిఎం నాయకులు జి. ఝాన్సీ, పి.వెంకటరెడ్డి, ఎ. నాగబ్రహ్మం , యమ్. హనుమంతరావు, జోజిబాబు పాల్గొన్నారు.

చినకంచికి చేరుకున్న కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి



ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్ మండలం నున్నలోని చిన కంచిలోని శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి వారి ఆలయానికి కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ విజయేంద్ర సరస్వతి ఆదివారం సందర్శించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆయన చిన కంచిలో బస చేసి ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఈ సందర్భంగా చిన కంచి ట్రస్టీ మొక్కపాటి శర్మ తదితరులు కంచి పీఠాధిపతి శ్రీ విజయేంద్ర సరస్వతికి ఆలయ ఆచారాల ప్రకారం ఘన స్వాగతం పలికారు. నిర్వాహక కమిటీ సభ్యులు వికాస్ కళాశాల రోడ్డు నుంచి ఆలయం వరకు పెద్ద ఊరేగింపు నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన పూల రథంపై స్వామి వారిని కూర్చోబెట్టి ఊరేగించారు. కాగా వాహనంపై నుంచి స్వామివారు భక్తులకు అభివాదం చేశారు. ఈ సందర్భంగా ఆయన వేద పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు. చిన కంచి ట్రస్టీ మొక్కపాటి శర్మ వేద పాఠశాల విద్యార్థులను స్వామీజీకి పరిచయం చేశారు. చిన కంచి పర్యటన సందర్భంగా శ్రీ విజయేంద్ర సరస్వతి సమాజహితం కోసం ప్రసంగిస్తారు. అనంతరం సోమవారం చిన కంచి నుంచి కంచికి బయల్దేరి వెళ్లనున్నారు. స్వామి వారికి స్వాగతం పలికిన వారిలో విజయవాడ రూరల్ మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ యార్కారెడ్డి నాగిరెడ్డి, నున్న పంచాయతీ ఉప సర్పంచ్ కలకోటి బ్రహ్మానందరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ బీ ముత్తా రెడ్డి, ధర్మకర్తలు యోగాచార్య పోలారెడ్డి నాగిరెడ్డి, రామడుగు రామారావు, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు అంగజాల హనుమాన్, తొర్లికొండ దుర్గాప్రసాద్, తుమ్మల సుధాకర్, కొండేటి రాంబాబు, కలకోటి నాగిరెడ్డి, నారాయణ రెడ్డి తదితరులు ఉన్నారు. కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి పర్యటన దష్ట్యా నున్న రూరల్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసరావు బందోబస్త్ ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.



పలుచోట్ల 'ఈస్టర్' వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గుడ్‌ఫ్రైడే పవిత్ర (శు క్రవారం) సిలువ త్యాగ మరణం పొందిన మహెూన్నతుడైన యేసుక్రీస్తు మూడవరోజు పవిత్ర ఆదివారం సజీవుడై లేచిన రోజున ఈస్టర్ పర్వదినమని విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు అన్నారు. బెంజిసర్కిల్ వద్దగల సెయింట్ పాల్స్ కథెడ్రల్ నందు ఆదివారం అర్ధరాత్రి బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు, మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్ ఘనంగా ఈస్టర్ (పాస్కా) వేడుకలను ప్రారంభించారు. ఈసందర్భంగా బిషప్ రాజారావు మాట్లాడుతూ ఈస్టర్ సందేశమిస్తూ పాపుల రక్షణార్థం యేసుక్రీస్తు సిలువ మోసి తన రక్తాన్ని చిందించి ఈలోకాన్ని శుద్ధి చేసేందుకు మనకు రక్షణగా నిలిచారన్నారు. క్రీస్తు సిలువ మరణం త్యాగానికి ప్రతీకగా నిలిచిందన్నారు. క్రీస్తు ముప్పై మూడున్నర సంవత్సరాలు ఈలోకంలో మనుషుల మధ్య జీవించి అనేక మహిమలు, అద్భుతాలు చేశారన్నారు. ఈ వేడుకలు ప్రతి ఇంటిలోని శాంతి, సంతోషం వెల్లి విరియాలని కాంక్షిస్తూ ఆయన భక్తులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సెయింట్ పాల్స్ కథెడ్రల్‌లో ప్రత్యేకంగా అలంకరించిన పూజాపీఠంపై బిషప్ జోసఫ్ రాజారావు,న మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, సెక్రటరీ ఫాదర్ కె.కుమార్ రాజా, అసిస్టెంట్ గురువు ఫాదర్ బి. వినయ్ తదితర గురువులు ఈస్టర్ సమిష్టి దివ్యపూజాబలి సమర్పించారు. ఈకార్యక్రమంలో కార్యనిర్వాహక ప్రతినిధులు బండి బాబూరావు, మదిర బెర్నాడ్, అశోక్‌కుమార్, రోశయ్య తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** మండలంలోని షేర్ మహమ్మద్ పేట, చిల్లకల్లు, మల్కాపురం, గండ్రాయి, రామచంద్రుని పేట, అనుమంచిపల్లి, తక్కెళ్ళపాడు, బలుసుపాడు, బూదవాడ, గౌరవరం, పోచంపల్లి, జయంతిపురం, ధర్మవర ప్పాడు తండా తదితర గ్రామాల్లో, పట్టణంలో ఆదివారం ఈస్టర్ పండగను ఘనంగా నిర్వహించారు. ఈస్టర్ పండగను పురస్కరించుకొని తెల్లవారుజామునుండే క్రైస్తవ సోదరులు భక్తులు ఆయా గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తిరుమలగిరి గ్రామంలో ఈస్టర్ పండగ సందర్భంగా పరిశుద్ధ పౌలు (సీఎస్ఐ) దేవాలయము నందు ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో క్రైస్తవ సోదరులతో సహా పంక్తి భోజనం తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ పాల్గొన్నారు. గ్రామ నాయకులు దర్శి విజయ నరసింహారావు, గుమ్మా మధు, గండు కిషోర్, కరిసే రవి, కరిసే సాల్మన్, ఆలూరి శరత్ బాబు, గుమ్మ వెంకటేష్, పసుపులేటి శ్రీనివాసరావు, ఇమ్మడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.**ప్రజాశక్తి- తిరువూరు :** ఈస్టర్ పండుగ సం దర్భంగా పట్టణంలోని పలు క్రైస్తవ దేవాలయాల్లో శనివారం అర్ధరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తిరువూరు ఆర్సీఎం చర్చి ప్రాంగ ణంలో ఈస్టర్ సందర్భంగా పాస్కా జాగరణ జరిగింది. దివ్యబలి పూజ, దివ్య సత్ప్రసాద ఆరాధన ఫాదర్ విజయ్ కుమార్ భక్తి శ్రద్ధలతో నిర్వ హించారు. క్రీస్తు ప్రభువు మరణాన్ని జయించి, పునరుత్థానం పొందడానికి ఈస్టర్ పండుగ ప్రామాణికమని, చెడుపై మంచి ఎప్పుడూ విజయం సాధిస్తుందని చెప్పడానికి క్రీస్తు పునరుత్థాన వేడుక నిదర్శనమని విజయ్ కుమార్ తెలిపారు. పట్టణ, మండలంలోని అన్ని గ్రామాల్లో ఈస్టర్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. క్రైస్తవ విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వత్సవాయి :** మండలంలోని కన్నివేడు, మక్కపేట, చిట్యాల, లింగాల, వత్సవాయి, ఖమ్మంపాడు, మంగోల్లు, తదితర గ్రామాల్లో ఆదివారం ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిఎస్ఐ, ఆర్.సి.యం, హెబ్రోన్, సెవెంత్ డే, ఐపిసిసి, ఐపిసి, తదితరు చర్చిల్లో క్రైస్తవులు ప్రార్థన కోటములు ఏర్పాటు చేసి వాక్యోపదేశంలో నిమగ్నమయ్యారు. దేవుని సన్నిధిలో భక్తిశ్రద్ధలతో మెలగాలని సూచించారు. అనంతరం చర్చిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పాస్టర్లు సంఘపు ప్రశాంత్ కుమార్, ఎక్కిరాల ఏసు, కరిశ ఆనందరావు, ఆదం, జయరాజు, రత్నరాజు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం మండలంలో ఏసుక్రీస్తు పునరుత్థానం ఈస్టర్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం తెల్లవారుజామునుండే క్రీస్తు సమాధిలో నుంచి లేచిన సందర్భాన్ని గురించి తెలిపే భక్తి గీతాలతో అన్ని చర్చిలలో ఆనందంతో జయజయ గీతాలు ఆలపించారు. రెడ్డిగూడెం సిఎస్ఐ క్రైస్ట్ చర్చిలో రెవరెండ్ జి విశ్వనాథ్ దైవ సందేశం అందించారు. అనంతరం సిఎస్ఐ క్రైస్ట్ చర్చి సంఘం వారిచే 2000 మందికి ప్రేమవిందు జరిగింది. అంతకు ముందు చాట్ల యూత్ ద్వారా భక్తులకు మినపగారెలు తో టిఫిన్ ఏర్పాటు చేశారు. **ప్రజాశక్తి - గంపలగూడెం :** మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా ఈస్టర్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తెల్లవారు జామున ఆయా చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఏసుక్రీస్తు మరణం పొంది సమాధిలో నుండి బయటకు వచ్చిన నేపథ్యాన్ని ఆయా పాస్టర్లు వివరించారు. ఈ సంతోషంతో మరణాన్ని జయించిన యేసు క్రీస్తుపై జయ జయ గీతాలు ఆలపించారు. ఆర్.సి.యం, సి ఎస్ ఐ ,తెలుగు బాప్టిస్ట్ ,కపా సంఘం తదితరు అన్ని సంఘాల్లో ప్రత్యేక ప్రేమవిందును జరుపుకున్నారు. **ప్రజాశక్తి-భవానీపురం :** మన రాష్ట్రంలో క్రీస్తు మతం పొందిన దళితులను ఎస్సీకులంగా పరిగణించాలని, వారికి విద్య ఉద్యోగాల్లో అన్యాయం జరుగుతుందని గ్రహించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇటీవల జరిగిన అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడం అభినందనీయమని వైసీపీ రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాసకుమార్ అన్నారు. క్రైస్తవ సోదర సోదరీ మణులకు ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ఆదివారం విద్యాధరపురం కొట్టేటి కోటయ్య వీదిలో ఉన్న "షాలేం మినిస్ట్రీస్" ఫాథర్ పుట్ల సత్యవేదం తెల్లవారు జామున ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్న ఆకుల శ్రీనివాస్ ఫాదర్ ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.అనంతరం భక్తులకు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో పొదిలి చంటి బాబు, వైఎస్సార్ పార్టీ నాయకులు అల్లం పూర్ణచంద్రరావు , రాచమళ్ళ సుధాకర్ (సబ్బులు), రుద్ర శంకర్ ,కోట రాంబాబు, దిబ్బా మణీ బాబు, రేవులగడ్డ విజయ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



విజయవాడలో...



జగ్గయ్యపేటలో...



భవానీపురంలో మాట్లాడుతున్న ఆకుల శ్రీనివాసకుమార్



గంపలగూడెంలో...



తిరువూరులో...

పొమ్మనకుండా పొగ..

ప్రజాశక్తి-గన్నవరం

- ఆరేడు నెలలుగా కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాల్లేవ్..
- అప్పులతో కుటుంబాలనకు నెట్టుకొస్తున్న వైనం..క్రమబద్ధీకరణ జరిగేనా?

రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులపై కనికరం చూపించటం లేదు. నెలల తరబడి జీతాలు చెల్లింపుల్లో ఆలస్యం చేస్తుండటంతో ఆయా కుటుంబాలు అప్పుల ఊబిలోకి నానాటికీ నెట్టేయబడుతున్నాయి. ఉద్యోగంగా చేరి ఏడాదైన వారికి కూడా కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విభాగాల్లో జీతాలు రాకపోవటంతో వారు పడుతున్న ఆర్థిక ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. రాష్ట్రప్రభుత్వం వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు, సొసైటీలు, ఇతర విభాగాల్లో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విభాగాల్లో ఉద్యోగులను తీసుకుంది. వీరిలో కొన్ని విభాగాల్లోని ఉద్యోగులకు జీతాలు అందకపోవటంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. నెలల తరబడి జీతాలు రాకపోవటంతో కొందరు ఈ ఉద్యోగం వదలి మరో ఉద్యోగాల్లో చేరిపోతున్నా ఉదంతాలు కూడా ఉంటున్నాయి. ప్రభుత్వ విభాగంలోని కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగం కావటంతో ఎప్పటికైనా క్రమబద్ధీకరణ జరుగుతుందనే ఆశతో మరికొందరు అప్పులు చేసి మరీ కుటుంబాలకు నడుపుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఇలాంటి కోవలోనే రాష్ట్ర వైద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమశాఖ పరిధిలో గతేడాది భర్తీచేసిన ఉద్యోగులకు జీతాలు చెల్లించటం లేదు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో గతేడాది ఆగస్టు నుంచి మూడు, నాలుగు దఫాలుగా ఉద్యోగుల భర్తీ జరిగింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఇదే పద్ధతిలో ఉద్యోగాలభర్తీ జరిగింది. డిఎఅండ్ హెచ్ఒ, డిసిహెచ్ఎస్, జిఎంసి, జిజిహెచ్‌లలో అటెండరు నుంచి టెక్నీషియన్ వరకూ వివిధ హోదాల్లో ఉద్యోగాల భర్తీ జరిగింది. అయితే ఉద్యోగాల్లో చేరిన నిరుద్యోగులు జీతాల కోసం నెలల తరబడి ఎదురుచూపులు చూస్తున్నారు. గత ఏడు నెలలుగా వీరంతా పస్తులుండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఆరేడునెలలు దాటినా ఒక్క జీతం కూడా వీరు కళ్లారా చూడలేదు. గతంలో వివిధ ప్రయివేటు సంస్థలు, సొంతంగా ఏవో ఉపాధి పనులు చేసుకుంటూ వీరు ఉద్యోగాలకు దరఖాస్తులు చేశారు. కానీ వారి ఆశలపై రాష్ట్రప్రభుత్వం నీళ్లు చల్లినట్లయ్యింది. ఉద్యోగం వచ్చినా జీతాలు రాకపోవటంతో అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు బయట ప్రయివేటు వడ్డీ వ్యాపారస్తుల వద్ద డబ్బులు తీసుకుని కుటుంబాలు



గడుపుతున్నారు. మహిళా విభాగం నుంచి చేరిన ఉద్యోగినుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. పనిచేస్తున్నా జీతం ఎందుకు రాదంటూ ఇంట్లో భర్త, అత్తింటివారు, పుట్టింటివారు సైతం ప్రశ్నిస్తున్న ఉదంతాలు ఉంటున్నాయి. మరికొందరు అనారోగ్యంతో బాధపడేవారు, ప్రెగెన్సీలతో ఉన్న వారు జీతం డబ్బులు రాకపోవటంతో దినదినగండం నూరేళ్ల ఆయుష్షు అన్న చందంగా వారి జీవితాలు సాగుతున్నాయి. రాష్ట్రంలోని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు తమకు తక్షణమే జీతాలు మంజూరుచేయాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

పొమ్మన కుండా పొగ పెట్టిన చందం

రాష్ట్రప్రభుత్వం కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నా జీతాలు మాత్రం విడుదల చేయటం లేదు. మొదటి నాలుగైదు నెలలు వేచిచూసినా ఫలితం లేకపోవటంతో కొంతమంది ఉద్యోగులు ఈ ఉద్యోగాన్ని వదిలేసి ప్రత్యామ్నాయ ఉపాధిని చూసుకుంటున్న వారూ ఉన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ ఇవే పరిస్థితులు నెలకొన్నాయి. పొమ్మనకుండా పొగపెట్టిన చందంగా రాష్ట్రప్రభుత్వం పేరుకే ఉద్యోగులను నియమించింది. కానీ ఆచరణలో జీతాలు ఇవ్వకుండా వారంటత వారే మళ్లీ మానివేసే పరిస్థితులు సృష్టిస్తుందనే విమర్శలు కూడా ఉన్నాయి. కేటాయించిన విభాగాల్లో డ్యూటీలు వేయకుండా ఇతర విభాగాల్లో వేస్తుండటంతో ఉద్యోగులు, అందులోనూ పలుచోట్ల మహిళా ఉద్యోగినులు పై అధికారులు, విభాగాల హెడ్‌ల నుంచి వేధింపులకు గురౌతున్న ఉదంతాలు కూడా చాలా జిల్లాల్లో జరిగినట్లుగా ఉదంతాల ద్వారా తెలుస్తోంది.

క్రమబద్ధీకరణ ఎప్పుడో? : అమలుకు నోచని సిఎం హామీ

ఆదర్శ యజమానిగా వ్యవహరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల విషయంలో చట్టాలను అమలు చేయటం లేదు. కాంట్రాక్టు లేబర్ (అబాలిషన్ అండ్ రెగ్యులేషన్) చట్టం-1970 ప్రకారం రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు, సౌకర్యాలు అమలు చేయాల్సివుంది. అంటే రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా బేసిక్, డిఎ, హెచ్ఆర్ఎ, సిసిఎ, సెలవులు, జిపిఎఫ్, హెల్త్ కార్డులు తదితర అన్ని సౌకర్యాలు వర్తింపచేయాల్సివుంది. 'అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వేతనాలు పెంచుతామనీ, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని వైసిపి పాలకులు తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విషయం తెలిసిందే. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవటం లేదు. తాను సిఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాతే పలు సందర్భాల్లో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు సేవలందించని ప్రభుత్వ కార్యాలయం, ఆఫీసు, ఆసుపత్రి, స్కూళ్ళు లేవు. కానీ పాలకులు చట్ట ప్రకారం వారికి రావాల్సిన వేతనాలు, సౌకర్యాలు అమలు చేయడం లేదు. ఇటీవల సిఎంతో ఉద్యోగ సంఘాలు నిర్వహించిన సమావేశాల్లో కూడా కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై ప్రస్తావించారు. తాను గతంలో ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణకు కట్టుబడి ఉన్నట్లుగా సిఎం మళ్లీ ప్రస్తావించారు. కానీ రాబోయేకాలంలో ఏమి చేస్తారో వేచిచూడాల్సిందే.

పొగాకు రహితంగా 'ప్రభుత్వ ఉన్నత పాఠశాల'

ప్రజాశక్తి-అవనిగడ్డ

రాష్ట్ర ప్రభుత్వం వారు నిర్వహిస్తున్న టొబాకో ఫ్రీ ఎడ్యుకేషనల్ ఇనిస్ట్యూట్ లో భాగంగా అవనిగడ్డ ప్రభుత్వ ఉన్నత



పాఠశాలను పొగాకు రహిత పాఠశాలగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఎంపిక చేశారని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జి ఎన్ బి గోపాల్ తెలిపారు. ఆదివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల టుపి లీడర్, పిడి ఎ.భాను ప్రకాష్ ఆధ్వర్యంలో టుపికి చెందిన ఆయా తరగతుల నుండి ఎన్నికైన విద్యార్థులతో టుపి ప్రాజెక్టులో భాగంగా స్కూలుకు 300 అడుగుల దూరంలో పొగాకు రహిత పాఠశాల అని ప్రధాన రహదారిపై రాయడంతో పాటు ప్రయాణికులను ఎంతగానో ఆకట్టుకుంది. సమాజానికి మంచి మెసేజ్ ఇచ్చిన విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి హెచ్ఎంతో పాటు పీడీలు సనకా శ్రీకాంత్, డ్రాయింగ్ మాస్టర్లు ఆంజనేయ దాస్, సిహెచ్ వినుకొండయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి

టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల కుమార్‌రాజా

ప్రజాశక్తి-పమిడిముక్కల

ఈనెల 12,13,14 తేదీల్లో కృష్ణాజిల్లాలో టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయాలని టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల కుమార్‌రాజా కోరారు. మండల కేంద్రమైన పమిడిముక్కలలో టిడిపి నాయకుడు నాదెండ్ల



సమావేశంలో మాట్లాడుతున్న వర్ల కుమార్‌రాజా

సుబ్రహ్మణ్యం ఆవరణలో ఆదివారం ఏర్పాటుచేసిన టిడిపి నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నందమూరి తారక రామారావు స్థాపించిన దేశం పార్టీ పేదల పార్టీ అని తెలిపారు. రాష్ట్రంలో వైసిపి పాలనలో అనేక ధరలు పెరిగాయన్నారు. వీటిని భరించలేక సామాన్య, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. తిరిగి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావటానికి కృషిచేయాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు శతజయంతి వేడుకలు ఈనెల 13న పామర్రు మండలం నిమ్మకూరు గ్రామంలో జరుగున్నాయని చెప్పారు. గన్నవరం, గుడివాడ, పామర్రు, మచిలీపట్నం నియోజకవర్గాల పరిధిలో చంద్రబాబునాయుడు పర్యటిస్తారని వివరించారు. ఈ సమావేశంలో మోటూరు వెంకటసుబ్బయ్య, మండల టిడిపి అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, తోడేటి ముత్తయ్య, ఆలీ, కొల్లూరు బాబ్జి, కొండలరావు, రాజేంద్రప్రసాద్, మైనేని నరేంద్ర, లింగమనేని రామారావు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కూలిన వంతెనను పరిశీలించిన రమేష్‌బాబు

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు శివారు నరసింహపురం గ్రామ సమీపంలో లింగన్నకోడుపై కూలిన వంతెనను అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజల సౌకర్యార్థం వంతెన పునర్నిర్మాణం చేపట్టేందుకు కావాల్సిన నిధుల కోసం రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్రబాబు, మోపిదేవి వెంకటరమణతో మాట్లాడి కొంత నిధులు సేకరించి ,వాటితో ఎమ్మెల్యే నిధులను జతపరిచి వంతెన పునర్నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారని నరసింహపురం గ్రామానికి చెందిన దోనేపూడి విజయ్ కుమార్,(చిట్టి అబ్బాయి) తెలిపారు. దీనికి సంబంధించి డ్రైనేజీ అధికారులతో మాట్లాడి రూ.43.50 లక్షలతో అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, నరసింహపురం గ్రామస్తులు ఉన్నారు.



వంతెనను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు

బందరులో నైపుణ్య శిక్షణా కళాశాల ఏదీ?

ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా స్కిల్ హబ్

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో నైపుణ్య శిక్షణ కళాశాల (స్కిల్ హబ్) ఏర్పాటు ఒక అడుగు కూడా ముందుకు పడలేదన్న విమర్శలు ఉన్నాయి. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా స్కిల్ హబ్ ఉంది. యువత భవిష్యత్తుకు భరోసాగా నిలిచేలా స్కిల్ కాలేజీ సర్వహంగులతో కల్పిస్తామని అధికారులు పూదరగొట్టి మచిలీపట్నం నగర శివారు, చల్లపల్లికి వెళ్లే బైపాస్ రోడ్డులో ఐదు ఎకరాల భూమిని కేటాయిస్తున్నట్లుగా ప్రకటించారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఇదే భూమిని స్టేడియం ఏర్పాటుకు కేటాయించిన విషయం విధితమే. నైపుణ్య శిక్షణ సంస్థకు స్థలం అప్పగించే క్రమంలో జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే కాలేజీ నిర్వహణకు అనుగుణంగా అధునాతనమైన భవన నిర్మాణాలు చేస్తామని ఉన్నతాధికారులు వెల్లడించారు. అయితే భవన నిర్మాణం సంగతి పక్కన పెడితే ఇప్పటివరకు స్థలం కేటాయింపులో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని తెలుస్తోంది. కేవలం మెగా జాబ్ మేళాలతో నిరుద్యోగుల్లో జోష్ నింపే ప్రయత్నం చేస్తూ జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ కాలం గడుపుతోంది. అంతేకాదు నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించటమే లక్ష్యంగా శిక్షణ ఇచ్చేందుకు కృష్ణాజిల్లాలో అన్ని పార్లమెంట్ నియోజకవర్గాలలో నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటుకు చేశారు. జిల్లాలో మారుమూలన ఉన్న గ్రామీణ ప్రాంత యువతకు కూడా అందుబాటులో ఉండేలా ఇలాంటి ఏర్పాట్లు చేశారు. ఆయా చోట్ల కొన్ని రకాల ట్రేడ్లలో శిక్షణ ఇస్తూ కసరత్తు చేస్తున్నారు. అయితే శిక్షణా కేంద్రాల్లో శిక్షణకు అవసరమైన కంప్యూటర్లు, లాప్ టాప్ లు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురౌతున్నారు. దీంతో చేసేది లేక గతంలో స్థానిక కళాశాలల్లో ఏర్పాటు చేసిన ఎంప్లాయిమెంట్ స్కిల్ సెంటర్లకు అందించిన కంప్యూటర్లను దారి మళ్లించి శిక్షణా కేంద్రాలలో సర్దుబాటు చేస్తున్నారు. ఇకనైనా బందరులో నైపుణ్య శిక్షణా కళాశాల ఏర్పాటు చేసి, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ యువతకు భరోసాగా నిలిచేలా నూతన జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఇనామ్ భూములపై నిషేధం తొలగేనా?

ప్రజాశక్తి-నందిగామ: పశ్చిమ కృష్ణా ప్రాంతంలో దశాబ్దాల క్రితం కొనుగోలు చేసినా ఇనామ్ భూములు నిషేధిత జాబితాలో వెళ్లడంతో బాదితులు ఆందోళన అంతా ఇంతా కాదు. పాలకులు ఇచ్చిన హామీ గడిచిపోతుండటంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ఇనామ్ భూములు సమస్యలు పరిష్కారం కాక లబ్ధిదారులు తలలు పట్టుకుంటున్నారు. ఇనామ్ భూములు పరిష్కారం కోసం ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ఇంత వరకు దరి చేరలేదు. భూములు క్రయ విక్రయాలు నిలిచిపోవటంతో లబ్ధిదారులు ఆర్థికంగా,మానసికంగా కృంగిపోతున్నారు. నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో ఇనాము భూములు సమస్యల సుమారు 1500 ఎకరాల్లో ఉంది. ఈ భూముల్లో వేలాది మంది ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్నారు. ఇనాము భూములు బాదితులు సమస్యల పరిష్కారం కోసం 22ఏ క్లాసుకు సవరణ చేయాలి. ఇనామ్సు (అబాలిషను మరియు కన్వర్డు ఇనుటు రైత్వారీ) యాక్టు 1956 నంబరు 37 ప్రకారం ఇనాము భూములకు రైతువారీ పట్టాలు ఇచ్చింది. వీటిలో కొందరు భూములు విక్రయించుకున్నారు. మరికొందరు తమ ఆధీనంలో ఉంచుకున్నారు. నందిగామ,జగ్గయ్యపేట తో పాటు పలు గ్రామాల్లో ఇళ్లు, ఇతర నిర్మాణాలు చేసుకున్నారు. ఇవన్నీ చేతులు మారుతూ వచ్చాయి. 2013లో ప్రభుత్వం చట్టం 16 అమలుల్లోకి తెచ్చింది. అనంతరం ఇనాము భూములపై 1966 డిసెంబరు 26 ముందు వరకు 60 ఏళ్ల కాలంలో జరిగిన లావాదేవీలు రద్దు చేసి నిషేదిత భూముల జాబితాలో చేర్చింది. దీంతో అప్పటి వరకు చేతులు మారుతూ వచ్చిన భూముల వ్యవహారం వివాదస్పదమైంది. నందిగామ ఆర్‌డిఓ కార్యాలయంలో పలుమార్లు బాదితుల నుండి దరఖాస్తులు స్వీకరించిన ప్రయోజనం లేకుండా పోయింది. ఆ దరఖాస్తు లను రెవెన్యూ శాఖ నుండి దేవాదాయ శాఖకు పంపించి అధికారులు పట్టించుకోవటం మరిచిపోయారు. వ

చట్ట సవరణకు చర్యలు తీసుకోవాలి
రాటకొండ కోటేశ్వరరావు, రైతు నందిగామ

నందిగామ హైవే పక్కన ఐదు ఎకరాలల భూమి ఎన్నో ఏళ్ల క్రితం కొనుగోలు



చేయటం జరిగింది. ఈ భూమి నిషేదిత జాబితాలో ఉండటం వల్ల అవసరాలకు అమ్ముకోలేకపోతున్నాను.

ఆర్థిక ఇబ్బందులు ఎక్కువుతున్నాయి
నీరుకొండ భాను ప్రసన్న, రత్నకుమారి

నందిగామ రైతుపేటలో ఐదు సెంట్ల స్థలం కొనుగోలు రిజిస్ట్రేషన్ చేయించుకున్నాం. తర్వాత నిషేదిత జాబితాలోకి చేరింది. దీని వల్ల అవసరాల నిమిత్తం విక్రయించుకోలేకపోతున్నాము. పిల్లల చదువులకు రుణం తీసుకోలేకపోతున్నాము. అన్ని రకాలుగా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాము.

క్రయవిక్రయాలకు అవరోధం
కాపా రవీంద్రనాథ్, నందిగామ

దశాబ్ధాల క్రితం ఈ భూములు కొని ఇళ్లు నిర్మించుకున్నాము. నిషేధిత జాబితాలో ఉండటం వల్ల క్రయ విక్రయాలు నిలిచిపోయాయి. కనీసం బ్యాంకు రుణాలు తీసుకోలేకపోతున్నాము. పేద, మధ్య తరగతి వర్గాల వారు చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. వెంటనే నిషేదిత జాబితా నుండి తొలగించాలి.

మొదటిపేజీ తరువాయి

గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి

ఎంతో ప్రాధాన్యతనిచ్చి పనులు చేయించడం జరుగుతుంది. రూ.10 కోట్ల అంచనా వ్యయంతో 14వ ఆర్థిక సంఘం నిధులతో గత రెండేళ్లనాడు ఈ పనులు ప్రారంభమయ్యాయి. సుమారు రెండు కోట్ల వరకు పనులు జరిగాయి. మిగిలిన వాటిని కూడా త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవడంజరుగుతుంది. కమిషనర్ నిరంతరం జరుగుతున్న ఈ పనుల తీరుపై పర్యవేక్షించడం జరుగుతుంది.

ప్రశ్న: ఎక్సెల్‌ప్లాంట్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులపై వివరించండి?

జవాబు: గతంలో ఎన్నడూ లేని రీతిలో ఈ కమిషనర్ కాలంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. స్థానిక ప్రజలకు ఇబ్బందులు ఎదురు కాకుండా ఎక్సెల్‌ప్లాంట్‌లోని చెత్త డంపింగ్‌యార్డులో పొగవుతున్న చెత్తనంతటినీ గుంటూరు జిల్లా చిలకలూరిపేట పరిధిలోని నాయుడుపేట దగ్గర గల జిందాల్ కంపెనీకి తరలించడం జరుగుతుంది. ఈ ప్లాంట్‌లోని అంతర్గత రహదారులు, కాంపౌండ్ వాల్, నెట్ వర్క్ పని చేసేందుకు ప్రత్యేకంగా ఆఫీసు ఏర్పాటు తదితర వాటిని కొత్తగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. వీటికి రూ.1.50 కోట్ల గ్రాంట్స్, జనరల్‌ఫండ్స్‌ను ఖర్చు చేయడం జరుగుతుంది. ఇదే రీతిలో పూర్ణానందంపేటలోని వెహికల్ డిపోని అంతర్గత రహదారి, బిల్డింగ్ నిర్మాణం, షెడ్లు ఏర్పాటు తదితర వాటిని అభివృద్ధి చేయడం దాదాపుగా పూర్తి అయ్యే దశకు చేరింది. చెత్త తరలింపు వాహనాల పార్కింగ్ చేసేందుకు ఇబ్బంది లేకుండా ఇక్కడ పనులు జరుగుతున్నాయి.కార్మికులకు అవసరమైన సదుపాయాలకు కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ప్రశ్న: మహాత్మాగాంధీ రోడ్డు (ఎంజి రోడ్డు) అభివృద్ధి పనులు ఎలా సాగుతున్నాయి?

జవాబు: పైన చెప్పినట్లు విజయవాడ నగరం సిటీ లుక్ ఉట్టిపడే రీతిలో (గేట్-వే మాదిరిగా) ఈ రహదారిని అభివృద్ధి చేసే దానిలో భాగంగా రహదారికిరువైపుల పుట్‌పాత్‌లను అభివృద్ధి చేయడం జరుగుతుంది. ప్రస్తుతం దెబ్బతిన్న టైల్స్‌ను తొలగించి, వాటి స్థానంలో గ్రానైట్‌తో పుట్‌పాత్‌లను అభివృద్ధి చేయడం జరుగుతుంది. ఈ పనులకు రూ. నాలుగు కోట్లు వెచ్చించడం జరుగుతుంది. ఈ రహదారిలోనే రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంబేద్కర్ స్మృతివనం, ఆయన విగ్రహం ఏర్పాటు పనులు త్వరగా జరుగుతున్నాయి.

ప్రశ్న: బందర్ కెనాల్, ఏలూరు కెనాల్, రైవస్, బుడమేరు అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలేమిటి?

జవాబు: నగర పరిధిలో గుండా ప్రవహిస్తున్న ఈకెనాల్స్ ద్వారా ప్రజలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు, వాతావరణ కాలుష్యం ఎదురవ్వకుండా ఉండటానికి, ఇతర ఇబ్బందులను పరిష్కరించే దిశగా ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎపి గ్రీన్ కార్పొరేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఈ కెనాల్స్‌ను శుద్ధి చేసే పనికి పూనుకుంది. వారికి సహాయంగా విఎంసి కూడా అందుబాటులో ఉంటూ కెనాల్స్‌ను ప్రధానంగా శుద్ధి చేసే పనికి పూనుకుంది. ఆయా కెనాల్స్‌లో పేరుకుపోతున్న ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు, చెత్త చెదారం, గుర్రపుడెక్క, తూటాకు తదితర వాటిని పూర్తి స్థాయిలో తొలగించాల్సి ఉంది. కెనాల్స్ శుద్ధి చేసి, అభివృద్ధి చేయడానికి రూ. 12 కోట్లు వరకు ఎపి గ్రీన్ కార్పొరేషన్ సంస్థ నిధులు ఖర్చు చేస్తుంది. ఈ పనులకు సంబంధించి జీఓ వచ్చి నెల రోజులు దాటింది.

బిజెపిని సాగనంపాలి

మారిపోయిందన్నారు. కరెంటు బిల్లులు ముట్టుకుంటేనే షాకులు కొడుతున్నాయన్నారు. పెరిగిపోతున్న పెట్రోల్, డీజిల్ ధరలు బతుకుల్లో మంటలు రాజేస్తున్నాయన్నారు. కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడంలేదన్నారు. పేదలకు విద్య, వైద్యం అందనంత ఖరీదైపోయి కార్పొరేట్ వ్యాపారంగా మారిపోయాయన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని సైతం మోడీ ప్రభుత్వం అటకెక్కించిందని విమర్శించారు. మహిళలకు రక్షణ లేకపోగా దాడులు, అత్యాచారాలు పెద్ద ఎత్తున పెరిగాయన్నారు. రాజ్యాంగానికి మూల స్తంభాలుగా ఉన్న ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సామాజిక న్యాయం వంటి గొప్ప విలువలను బిజెపి ప్రభుత్వం కాలరాస్తోందన్నారు. ఒకే దేశం, ఒకే భాష, ఒకే విద్య, ఒకే పన్ను విధానాన్ని బలవంతంగా రుద్దుతుందన్నారు. వ్యవసాయాన్ని పూర్తిగా నాశనం చేసి గిట్టుబాటు ధర కల్పించకుండా రైతులను మోసం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నందిగామ పట్టణ కార్యదర్శి కటారపు గోపాల్, నాయకులు సయ్యద్ ఖాసిమ్, గోపినాయక్, వల్లూరి రవిశేఖర్, కర్రి వెంకటేశ్వరరావు, ఎవి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక శాఖలో సిబ్బంది కొరత

ఆపరేటర్ 31 పోస్టులకు గానూ ఎనిమిది, ఫైర్‌మ్యాన్ పోస్టులుకు గానూ 55 ఖాళీలున్నాయి. ఖాళీలు పెరిగిపోవడంతో పనిభారం పెరిగిపోతోందని సిబ్బంది వాపోతున్నారు.

ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం ఇవ్వాలి
ఏ.వి శంకరరావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి

అజాగ్రత్త కారణంగానే అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. వేసవిలో పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం. సిబ్బంది కొరత ఉంది. వారి స్థానంలో హోంగార్డుల్ని నియమించాం. ఖాళీల వివరాలను ప్రభుత్వానికి తెలియజేశాం. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, తగు జాగ్రత్తలు పాటించాలి. ప్రమాదం చోటుచేసుకున్న వెంటనే ప్రజలు 101,108 ఫోన్ నెంబర్లకు గానీ, దగ్గర్లోని అగ్ని మాపక కేంద్రానికి సమాచారం అందించాలి.

మేలో బందరు పోర్టు పనులు

రెండు దశల్లో రూ.11,464 కోట్లతో పనులు పూర్తవుతాయని వివరించారు. సుమారుగా 1187.75 ఎకరాల్లో నిర్మించే ఈ పోర్ట్ నిర్మాణం వల్ల 6550 మందికి డైరెక్ట్, ఇన్ డైరెక్ట్ గా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పోర్ట్ నిర్మాణంతో బందరు ప్రాంతం పెద్ద ఎత్తున అభివృద్ధి చెందడంతో పాటు రవాణా సౌకర్యాలు మెరుగవుతాయన్నారు. స్థానిక ప్రజలు, యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ఓడరేవుకు అనుబంధంగా ఎన్నో పరిశ్రమలు ఇక్కడ స్థాపించే అవకాశం ఉందన్నారు. రోడ్ కనెక్టివిటీ పెరగటమే కాకుండా, టౌన్ షిప్ లు అభివృద్ధి చెందుతాయన్నారు. ఇళ్ళ నిర్మాణం, వాటర్ సప్లై, నాణ్యమైన విద్యుత్ సౌకర్యం, డ్రైనేజి, మెడికల్ కళాశాలతో సహా ఎన్నో మంచి విద్యాసంస్థలు , ఆసుపత్రులు కూడా అభివృద్ధి చెంది, ఈ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయనీ వివరించారు. నాణ్యమైన జీవితం గడపటానికి ఈ ప్రాంత ప్రజలకు అవకాశం కలుగుతుందని తెలిపారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్రానికి సంబంధించి అనేక సమస్యలపై తాను ప్రస్తావించానని చెప్పారు. పెండింగ్ ప్రాజెక్టులకు నిధుల మంజూరు, సాగునీటి ప్రాజెక్టులకు నిధుల కేటాయింపు, సంక్షేమ పథకాల అమలుకు నిధుల మంజూరు తదితర విషయాలపై తాను ప్రస్తావించగా కేంద్ర మంత్రులు సానుకూలంగా స్పందించారని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నిరంతరం రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా కృషిచేస్తున్నారని చెప్పారు. నవరత్న పథకాల ద్వారా రాష్ట్రంలోని అన్ని తరగతుల ప్రజలకు మేలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. గడపగడపకూ మన ప్రభుత్వం ద్వారా ఎంపిలు, ఎమ్మెల్యేలు నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషిచేస్తున్నామని చెప్పారు. ప్రతి మహిళకు విద్య, ఆర్థిక అధికారం దక్కినప్పుడే, సమానత్వం, సాధికారతకు మార్గం సళం అవుతుందని సిఎం భావిస్తున్నారన్నారు. వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తంగా మూడు విడతల్లో 78.94లక్షల డ్వాక్రా మహిళలకు రూ.19,178,17 కోట్లు లబ్ది చేకూర్చారని చెప్పారు. మహిళలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దటమే కాకుండా వారి జీవితాల్లో మరిన్ని కాంతులు తీసుకురావాలని, వారికి సుస్థిరమైన ఆదాయం రావాలనే లక్ష్యంతో సిఎం జగన్ కృషిచేస్తున్నారని చెప్పారు. బహుళ జాతి సంస్థల ద్వారా వ్యాపార మార్గాలు చూపించి ఆసరా, చేయూత, సున్నా వడ్డీ వంటి పథకాలతో మహిళలకు సుస్థిరమైన ఆర్థిక అభివృద్ధికి సిఎం వైఎస్ జగన్ బాటలు వేశారన్నారు.

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలో 5 వార్డులో రూ. 3.00 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం కష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు మరియు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వార్డు కౌన్సిలర్ వట్టెం మనోహర్ లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత రోడ్డు మార్గంలో ఎప్పుడూ రద్దీగా ఉండే ప్రాంతమని సిమెంటు రోడ్డు నిర్మించవలసిందిగా కౌన్సిలర్ వట్టెం మనోహర్ కోరడంతో సుమారు 3 లక్షల రూపాయల ప్రత్యేక నిధులతో ప్రారంభిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వట్టెం మనోహర్, వైఎస్ఆర్సిపి నాయకులు, మున్సిపల్ ఎఇ హనుమంతరావు పాల్గొన్నారు.

జిల్లాలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో ఈస్టర్ వేడుకలు ఆదివారంనాడు ఘనంగా జరిగాయి. క్రైస్తవ సోదరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గన్నవరం : గన్నవరం స్థానిక జెడ్పీహెచ్ స్కూల్ క్రీడా మైదానంలో ఈస్టర్ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక చర్చి ఆఫ్ ది లివింగ్ గాడ్ మినిస్ట్రీస్ సంఘ కాపరి రేవ.పాస్టర్ జోసెఫ్ రాజు పాల్గొని ఈస్టర్ పండుగ విశిష్టతను వివరించారు. చంద్రశేఖర్, విక్టర్ బాబు, నాగరాజు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు :** అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ రెవరెండ్ డాక్టర్ జాన్ బెన్నీ లింగం శుభాకాంక్షలు తెలిపారు. గుడ్లవల్లేరు లాక్ డౌన్ ఇండియా బైబిల్ చర్చిలో వేడుకలు నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లోని క్రైస్తవులు దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. **గుడివాడ :** పట్టణంలోని అన్ని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. స్థానిక ఏలూరురోడ్డులోని మౌంట్ కార్మెల్ చర్చి (ఆర్‌సిఎంచర్చి), గుడ్‌మెన్‌పేట విచారణ అవిలాపురి తేరాజమ్మ చర్చి, గుడివాడ-2లో దివ్య పూజా బలిని సమర్పించారు. జాన్‌పీటర్, సురేష్ ప్రతేక ప్రార్థనలు నిర్వహించారు. విచారణకర్తలు పాదర్ గుజ్జుల మైఖేల్, పాదర్ మండపాటి లూయిస్‌రాజులు, సహాయగురువులు రవికాంత్ పాల్గొన్నారు. చిన్నారులు ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి. సిఎస్ఐ, రక్షణ సైన్యం, ఫుల్‌గాస్పెల్ చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. కౌన్సిల్ అధ్యక్షులు ఏలేటి విలియం జోషి, సభ్యులు ఇంటి స్వామిదాసు, రెబ్బా బాలరాజు, వంగా ఆనంద్, బెజం సువర్ణరాజు, పొంగులేటి జయరాజు, యూత్ అధ్యక్షుడు జోషి, మరియదళ సభ్యులు, సిస్టర్స్, ఆయా విచారణ పరిధిలోని పలువురు క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు. **పెదపారుపూడి :** మండలంలోని అన్ని గ్రామాల్లోని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. పెదపారుపూడి రక్షణ సైన్యం చర్చి లో ఆ సంఘ కాపరి మేజర్ వాసి బెనర్జీ, వెంట్రప్రగడ సిబిఎం చర్చిలో పాస్టర్ తిరివీధి పీటర్ లు బైబిల్ ఆధారంగా క్రీస్తు సందేశం ఇచ్చారు. మేజర్ వాసి జయప్రద, వాసి నవ్య, సంఘ పెద్దలు నత్తా భూషణ్ కుమార్, దగాని జోసఫ్ గుమ్మడి ఏసు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు. **పమిడిముక్కల :** మండలంలోని పలు గ్రామాల్లో క్రైస్తవ సోదరులు ఈస్టర్ పండుగను నిర్వహించారు. మేడూరులో సిబిసిఎంసి పాస్టర్ రెవరెండ్ రాజారత్నం సందేశం ఇచ్చారు. మండలంలోని లంకపల్లి, మేడూరు, మంటాడ, తాడంకి, వీరంకిలాకు గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. వీరంకిలాకులో పెంతుకోస్తు చర్చి పాస్టర్ వినోదరావు, హోసన్న మందిరంలో నిస్సి, పెంతుకోస్తు చర్చిలో డానియల్ మోషే, సీయోను, రామారావు, కృష్ణాపురంలో సామ్యూల్ మాట్లాడారు. క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.


గుడివాడలో


పెదపారుపూడిలో


గుడ్లవల్లేరులో


పమిడిముక్కలలో


గన్నవరంలో

ముస్లిం సోదరుల ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-ఉయ్యూరు

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని స్థానిక దయారా మసీదులో ఆదివారం అహ్మద్, ఇమ్రాన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును మాజీ ఏఎంసీ చైర్మన్ అబుకలాం, నగర ఎంచాయతీ కోఆప్షన్ సభ్యుడు ఖలీల్ ప్రారంభించారు. రంజాన్ ఉపవాస దీక్షలో ఉన్నవారికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రోజంతా ఉపవాస దీక్షలో ఉండి సాయంత్రం విందులో పాల్గొన్న వారికి సలీం, సత్తార్తో పాటు పలువురు సేవలందించారు. ప్రముఖ వైద్యులు రావులపల్లి సుధాకర్, మాధవ్ పాల్గొన్నారు.



వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం : టిడిపి

ప్రజాశక్తి-ఉయ్యూరు

రాష్ట్రంలోని వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యంగా మారిందని టిడిపి పెనమలూరు ఇన్చార్జ్ బోడే ప్రసాద్ విమర్శించారు. ఉయ్యూరు నగర పంచాయతీ 7వ వార్డ్‌లో టిడిపి అధ్యక్షుడు పెన్నేరు నందకిషోర్ ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత మూడున్నర రేళ్ళ జగన్ రెడ్డి పాలన విధ్వాంసకరంగానూ, దోపిడీని తలపించేలా ఉందన్నారు. అప్రజాస్వామిక పాలనను అంతమొందించేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి టౌన్ అధ్యక్షుడు జంపాన గురునాథం, మాజీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు, అబ్దుల్ ఖుదుసు, కోనపరెడ్డి వాసు, పంద్రాజు చిరంజీవి, పల్లెల శ్రీను, బూరెల నరేష్, జయదేవ్, ఎల్‌పి రఫీ, ఈడే అంజిబాబు, పేరేపి నరేష్, ఎ.అప్పలనాయుడు, పామర్తి శివ, చలపాటి శీను, సుంకర అయ్యప్ప పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న టిడిపి నాయకులు

కోడిపందేల శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - మొవ్వ

కూచిపూడి పోలీస్ స్టేషను పరిధిలోని భట్లపెనుమర్రు గ్రామంలో ఊరు చివర డొంకలో జరుగుతున్న కోడిపందాల శిబిరంపై పోలీసులు దాడులు నిర్వహించారు. 10 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రెండు కోడి పుంజులు, రూ20,440ల నగదు స్వాధీన పర్చుకుని కేసు నమోదు చేశామని కూచిపూడి ఎస్ఐ డి.సందీప్ తెలిపారు. విశ్వసనీయమైన సమాచారం మేరకు కోడిపందాల శిభిరంపై దాడి చేసినట్లు చెప్పారు. కూచిపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా వ్యక్తులు పేకాట గానీ కోడిపందాలు ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని ఎస్ఐ కోరారు. అలా సమాచారం తెలిపిన వ్యక్తులు వివరాలు గోప్యంగా ఉంచుచామన్నారు.


పట్టుబడిన నిందితులు



'చదవడం మాకిష్టం' కార్యక్రమం

ప్రజాశక్తి-విజయవాడ

స్థానిక ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో చదవటం మాకిష్టం కార్యక్రమం ఆదివారం జరిగింది. సరస్వతి సామ్రాజ్యం అధ్యక్షతన గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్ పర్సన్ జమల పూర్ణమ్మ ఆధ్వర్యంలో గ్రంథాలయాధికారి నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా చదవటం మా కార్యక్రమంజరిగింది. దీనిలో భాగంగా విద్యార్థులతో పుస్తకాలు చదివించడం, కథలు చెప్పించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ జమలపూర్ణమ్మ మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్య పుస్తకాలతో పాటు గ్రంథాలయంలో ఉన్న నీతి కథలు, సాహిత్యం, మహనీయుల జీవిత చరిత్రలు, శాస్త్రవేత్తల జీవిత చరిత్రలు తదితర పుస్తకాలు ద్వారా విజ్ఞానం పొందాలని అభిలషించారు. సరస్వతి సామ్రాజ్యం అధ్యక్షతన నిర్వహించ బడుచున్న కార్యక్రమంలో భాగంగా సునీత గారితో భగవద్గీత కార్యక్రమం నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాదికారి కె.రమా దేవి, సిబ్బంది రికార్డ్ అసిస్టెంట్, జే.శంకర్, గోపాలరావు, ఫణి బాబు,దుర్గాంబ తదితరులు పాల్గొన్నారు.

ఐపీఎల్‌తో హింద్‌వేర్ భాగస్వామ్యం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

బాత్ అండ్ టైల్స్‌లో ప్రముఖ కంపెనీ హింద్‌వేర్ సంస్థ ఐపీఎల్‌లోని పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ జట్లుతో భాగస్వామ్యంగా ఉంటుందని సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సుదాన్షు ఒక ప్రకటనలో తెలిపారు. హింద్‌వేర్ ఉత్పత్తులను బలోపేతం చేయడానికి ఐపీఎల్‌తో భాగస్వామ్యంగా ఉన్నట్లు తెలిపారు. దీని ద్వారా బ్రాండ్ ఉనికిని బలోపేతయం చేయడానికి , బాత్రూమ్ సొల్యూషన్స్ మార్కెట్లో వృద్ధిని పెంచడంలో తమ సంస్థకు సహాయపడుతుందన్నారు.

చిన్నారులకు మంచి విద్యనందించాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ఆర్థిక అసమానతలు కారణంగా నాణ్యమైన విద్యకు దూరమవుతున్న చిన్నారులకు మంచి విద్యను అందించేందకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు వక్తలు అన్నారు. ఎనికేపాడులోని విజ్ఞాన విహార ఇంగ్లీషు మీడియం స్కూల్ నందు ఉచితంగా ట్యూషన్ సెంటర్లను నడుపుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులకు ప్రశంసాపత్రాల పంపిణీ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈకార్యక్రమంలో పాల్గొన్న లయోలా కళాశాల విశ్రాంత అధ్యాపకులు, జనసేవా సమితి అధ్యక్షులు గరుడాద్రి సుబ్రహ్మణ్య శాస్త్రి మాట్లాడుతూ పేద విద్యార్థులకు చక్కటి విద్యను అందించేందుకు వివిధ ప్రాంతాలలో ఉచిత ట్యూషన్ సెంటర్లను నడపడం అభినందనీయమని తెలిపారు. ఆయా కేంద్రాలలో విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాలు, యోగా, పాటలు, పద్యాలు వంటి అంశాలపై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో జనసేవా సమితి కోశాధికారి ముళ్లపూడి గోవిందరావు, సేవా భారతి కార్యదర్శి మాధురి, విజయమారుతి, పి.ఎస్.ఎన్. మూర్తి, పాఠశాల ఉప ప్రధాన ఉపాధ్యాయురాలు జి.శైలజ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుబ్రహ్మణ్యశాస్త్రి

గుండెపోటు మరణాలపై అవగాహన అవసరం

రమేష్ హాస్పటల్స్ చీఫ్ కార్డియాలజిస్టు డాక్టర్ రమేష్‌బాబు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: ఆకస్మాత్తుగా సంభవించే గుండెపోటు మరణాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతయినా ఉందని రమేష్ హాస్పటల్స్ చీఫ్ కార్డియాలజిస్టు డాక్టర్ పోతినేని రమేష్‌బాబు అన్నారు. రమేష్ హాస్పటల్స్ ఆధ్వర్యంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సహకారంతో నగరంలోని తాజ్ వివంత హెూటల్ నందు ఆదివారం వైద్యులకు నిరంతర వైద్య విద్యా కార్యక్రమం జరిగింది. ఈసదస్సును రమేష్ హాస్పటల్స్ చైర్మన్ మద్దిపాటి సీతారామమోహన్‌రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం చీఫ్ కార్డియాలజిస్టు డాక్టర్ పోతినేని రమేష్‌బాబు మాట్లాడుతూ గుండెపోటు ఆకస్మికంగా అప్పటికపుడు రాదని, కొన్ని సంవత్సరాలకు ముందే దానిని బీజం పడుతుందన్నారు. అది క్రమేపి పెరిగి ఆకస్మికంగా గుండెపోటు సంభవిస్తుందని దీనిని ముందుగానే కనుక్కోవాల్సిన బాధ్యత ఫ్యామిలీ డాక్టర్లు, కార్డియాలజిస్టులపై ఎంతో ఉందన్నారు. సంప్రదాయ పరీక్షలైన ఈసీజీ, ఎకో, ట్రెడ్ మిల్ పరీక్షల కంటే అత్యాధునికమైన క్యాల్షియం స్కోర్, సిటి కరోనరీ యాంజియోగ్రామ్ పరీక్షా ఫలితాలు గుండె జబ్బు ప్రమాదాన్ని ముందే అంచనా వేస్తున్నాయన్నారు. వీటిపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం నేడు ఎంతయినా ఉందని తెలిపారు. అంతకంటే ముఖ్యంగా ప్రజల జీవనశైలిలో మార్పులు రావాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడంతో పాటు, మనం తినే ఆహారంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. స్మోకింగ్, ఆల్కహాల్‌కు దూరంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. తమ హాస్పటల్‌లో గల 32 మంది సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణులు, తాము



వైద్యం అందించిన అత్యంత క్లిష్టమైన కేసులకు సంబంధించి ఏవిధంగా విజయవంతంగా నిర్వహించినదీ సదస్సులో తెలియచేశారన్నారు. విజయవాడ, గుంటూరు, ఏలూరు ప్రాంతాల నుండి ప్రత్యక్షంగా 380 మంది వైద్యులు హాజరుకాగా, రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో 200 మంది వైద్యులకు ఈవైద్య విద్యా కార్యక్రమం పవర్ పాయింట్ ప్రజంటేషణ్ ద్వారా తెలియచేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో రమేష్ హాస్పటల్స్ భాగస్వామి సంస్థ ఆస్టర్ డి.ఎం. హెల్త్ కేర్ ఇండియా హెడ్ డాక్టర్ నితీష్ షెట్టి, ఆంధ్రప్రదేశ్ సీఈవో దేవానంద్, రమేష్ హాస్పటల్స్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఫావులూరి శ్రీనివాసరావు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రెహమాన్, సెక్రటరీ డాక్టర్ దుర్గారాణి, మెడికల్ కౌన్సిల్ అబ్జర్వర్ డాక్టర్ సూరపనేని సుధాకర్, ప్రముఖ ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ గుడారు జగదీష్ పాల్గొన్నారు.

51వ డివిజన్‌లో రాజేష్ పర్యటన

ప్రజాశక్తి-వన్‌టౌన్: జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మూడో రోజు 51 డివిజన్‌లోని 161 సచివాలయం పరిధిలోని క్లస్టర్ 14 క్లస్టర్-1లో కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ సచివాలయం కన్వీనర్లు, గహ సారదులతో



పాల్గొని ప్రజా స్పందన తెలుసుకున్నారు అలాగే ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కార దిశగా అధికారులతో మాట్లాడి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియచేశారు. డివిజన్‌లో 160 ,165 సచివాలయల పరిధిలో కన్వీనర్‌లు, గహ సారదులు ఇంటి ఇంటికి వెళ్లి ప్రజా స్పందన తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వలంటీర్లు, వైస్సార్సీపీ నాయకులు, బూత్ కన్వీనర్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వెలంపల్లికి ఆ స్థాయి లేదు : బేగ్

ప్రజాశక్తి-వన్‌టౌన్: మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబును విమర్శించే స్థాయి ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావుకు లేదని, పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి పూర్తిగా విస్మరించారని తెలుగుదేశం మైనార్టీ నాయకులు ఎంఎస్.బేగ్ మండిపడ్డారు. శనివారం టిడిపి పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బేగ్ మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వస్తాయా ఎప్పుడు వెలంపల్లికి బుద్ధి చెబుదామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. నాడు తన తండ్రి, మాజీ మంత్రి ఎంకె. బేగ్ ఎర్రకట్ట నిర్మాణం చేపట్టి ప్రజల ఇబ్బందులు తొలగించడం జరిగిందని, నేడు వెలంపల్లి ఎర్రకట్టని పూర్తిగా గాలికి వదిలేసారని అన్నారు. అలాగే చంద్రబాబుపై వెలంపల్లి తన స్థాయిని మరచి మాట్లాడుతున్నారని, జగన్ -చంద్రబాబు మధ్య తేడా మీరు వివరించాలిసిన అవసరం లేదని హెచ్చరించారు. టిడిపి డివిజన్ అధ్యక్షులు శివశర్మ మాట్లాడుతూ దుర్గమ్మ రథం వెండి సింహాలు మాయం చేసిన వారు విమర్శిస్తే ప్రజలు నమ్మరని, ప్రజలు వెలంపల్లి పరిపాలన చూసి నవ్వుకుంటున్నారని అన్నారు.. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు తస్లీమా. కొప్పుల గంగాధర్ రెడ్డి, సురభి బాలు, సుభాని, దూది బ్రహ్మయ్య, భోగవల్లి నాగబాబు, సందక సురేష్, నీలంమనోజ్, పిళ్లా సుదర్శన్, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి సారేపల్లి రాధాకష్ణ, మీడియా కోఆర్డినేటర్ యేదుపాటి రామయ్య, పశ్చిమ నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు రాళ్లపూడి మాధవ్, ధనేకుల వెంకట సుబ్బారావు, బూర కనకరావు, బేవర రవి, తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-వన్‌టౌన్: మోతి మజీద్‌లో జరిగిన ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ఆదివారం పాల్గొన్నారు. స్థానిక చిట్టినగర్ 48వ డివిజన్ మోతీ మసీద్ ప్రాంగణంలో వున్న షాధి ఖానాలో ఆదివారం నాడు ఇఫ్తార్ విందు కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది ఈ విందులో ముస్లిం సోదరులతో కలిసి మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలంపల్లి మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు అతి పెద్ద పండుగ రంజాన్ అన్నారు. భక్తి శ్రద్ధలతో, దాన దర్మాలు చేస్తూ రంజాన్ పండుగ జరుపుకోవటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ అత్తులూరి ఆదిలక్ష్మి, జిల్లా వక్ఫ్ బోర్డ్ గౌస్ మొహిద్దీన్, హబీబ్బులా, ఖాజా, మేహరాజ్, చిచా, మైనారిటీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

యుగకర్త శ్రీశ్రీ : ఇంతియాజ్

ప్రజాశక్తి-విజయవాడ: నేను సైతం ప్రపంచాగ్నికి సమిధనొక్కటి ఆహుతిచ్చాను అంటూ తనదైన సొంత గొంతుకను శ్రీ శ్రీ వినిపించారని ఎ.పి.స్టేట్ మైనారిటీ వెల్ఫేర్ సెక్రటరీ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సిఇఓ ఎ.ఎమ్.డి ఇంతియాజ్ పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం విజయవాడ లోని కాన్ఫరెన్స్ హల్ (సెర్ప్)లో శ్రీశ్రీ జయంతి సందర్భంగా కవిసమ్మేళనం జరిగింది. ఈసందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ పదండి ముందుకు, పదండి త్రోసుకు! పోదాం పోదాం పైపైకి అనే ఆ సంకలన మకుట గీతం ఉడుకు నెత్తురు నవయువకులకు స్ఫూర్తిదాయకమైందని వివరించారు. అనంతరం డాక్టర్ కొండూరు హరినారాయణ రెడ్డి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కొండూరు హరినారాయణ రెడ్డికి శ్రీ శ్రీ సాహిత్య సేవా పురస్కారంతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో వాసవి క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షులు (2019) వేముల హజరత్తయ్య, అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత వెన్నా వల్లభరావు, తెలుగు లలిత కళా పరిషత్తు గోళ్ల నారాయణరావు, దగ్గుపాటి రాధాకష్ణ, బి.కృష్ణయ్య, కవయిత్రి రెజీనా, కావూరి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



లోయలో పడి యువకుడి మృతి

ప్రజాశక్తి-జమ్మలమడుగు రూరల్

మండలంలోని గండికోట వద్దనున్న లోయలో ప్రమాదవశాత్తు కాలు జారి పడి యువకుడు మృతిచెందాడు.



ఈ సంఘటన ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. వివరాలు.. విజయవాడ నుంచి ఇస్మాయిల్ (23) తన స్నేహితులు పవన్, సతీష్, కార్తీక్ కలిసి గండికోట చూడడానికి వచ్చారు. అక్కడి రోప్‌వేకు సమీపంలో ఉన్న కొలను వద్ద స్నేహితులతో కలసి ఇస్మాయిల్ ఈత కొట్టాడు. అనంతరం డ్రస్సు మార్చుకుంటూ ఉండగా ప్రమాద వశాత్తు పక్కనున్న లోయలో పడిపోయాడు. వెంటనే అతని స్నేహితులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న సిఐ సదాశివయ్య, ఎస్ఐ సుబ్బారావు తమ సిబ్బంది సాయంతో ఇస్మాయిల్‌ను లోయనుంచి బయటకు తీశారు. అప్పటికే అతను చనిపోయాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జమ్మలమడుగు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. స్నేహితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు విజయవాడలో యాక్సిస్ బ్యాంకులో ఉద్యోగి పనిచేస్తున్నాడు. మృతుడికి తల్లిదండ్రులు ఆశా, బాజీ, చెల్లి ఉన్నారు. తండ్రి విజయవాడలోనే కార్పెంటర్‌గా పనిచేస్తున్నారు.



కుట్టు మిషన్లు పంపిణీ

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేద మహిళలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ విస్తృత సేవలు నిర్వహిస్తున్నట్లు వక్తలు పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం పేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణి కార్యక్రమం నందిగామ యుటిఎఫ్ కార్యాలయం (కంచర్ల సుబ్బారావు భవన్)లో జరిగింది. లయన్స్ క్లబ్ కార్యదర్శి గోపు సుబ్రహ్మమణ్యం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చాపా మహాలక్ష్మీ, చావా స్వర్ణలత, మద్దుకూరి కృష్ణవేణిలకు కీ.శే.పాలపర్తి కాంతమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ చీఫ్ మేనేజర్ పాలపర్తి సుధాకర్, కుమార్తె పాలపర్తి ఉషారాణి వితరణతో కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్యాబినేట్ సెక్రటరి యర్రంరెడ్డి గాంధీ, నరేంద్ర, కౌన్సిలర్ మారం అమరయ్య, డా.కొండ (చిన్నా ఐ కేర్),రామిరెడ్డి శ్రీదర్, యుటిఎఫ్ నాయకులు మహేశ్వర వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, జక్కనచార్యులు, హరినాధ్‌రెడ్డి, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

బాహుబలి ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి – విజయవాడ అర్బన్: నగరంలోని శాతవాహన కాలేజీ మైదానంలో భారీ సెట్టింగ్‌లతో ఏర్పాటు చేసిన బాహుబలి ఎగ్జిబిషన్ ను సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆదివారం ప్రారంభించారు. ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసిన బాహుబలి సెట్టింగ్లను పరిశీలించి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు బాహుబలి సినిమా సెట్టింగ్ చూడాలంటే హైదరాబాదు వెళ్లవలసిన పరిస్థితి వచ్చేదని ఇప్పుడు బాహుబలి సెట్టింగ్ లతో నగరంలోనే ప్రారంభించారని తెలియజేశారు.అచ్చు గుద్దినట్టు బాహుబలి సినిమాలోని శివగామి సింహాసనం, సైనికులు ప్రభాస్ సైనిక వేషధారణ వంటి అనేక చిత్రాలతో ఎగ్జిబిషన్ ఆహుతులను అలరిస్తున్నదని అన్నారు. అనంతరం నిర్వాహకులు ఎన్ .గోపీనాథ్ మాట్లాడుతూ బాహుబలి సెట్టింగ్ విజయవాడ వాసులను ఎంతగానో అలరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వేసవి నగరవాసుల కోసం ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశామని ఎగ్జిబిషన్లోని సెట్టింగులు చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు ఎంతగానో ఆకట్టుకోవడంతోపాటు ఆశ్చర్య చెకితులను చేస్తాయని ఆయన పేర్కొన్నారు. బాహుబలి ఎగ్జిబిషన్లో జెయింట్ వీల్, కొలంబస్,



టోరాటోరా, బ్రేక్ డ్యాన్స్, చిన్న పిల్లల ఆటవస్తువులు ఈ ఎగ్జిబిషన్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ.. ఇటు చిన్నారులు, అటు పెద్దవారికి ఆహ్లాదంతో పాటూ ఆనందాన్ని పంచుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు.కలకత్తా జైపూర్ ఢిల్లీ మహారాష్ట్ర చేనేత కళాకారులు తయారు చేసిన ఉత్పత్తులను ఎగ్జిబిషన్లో ప్రదర్శించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి కార్పొరేటర్ కుక్కల అనిత, శాతవాహన కాలేజ్ కరెస్పాండెంట్ నిడుమోలు రమా సత్యనారాయణ , నిర్వాహకులు భాను, కిరణ్, అడపా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-భవానీపురం: ఎన్‌టిఆర్ జిల్లాలోని ఏపీ గురుకుల విద్యాలయంలో 5, 6 తరగతులకు అన్ని కాటగిరీలనందు మరియు 7, 8వ తరగతులకు మైనారిటీ విద్యార్ధినులు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విజయవాడ భవానీపురంలోని గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ జి. ఎమిలీ కాంతమ్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గురుకుల పాఠశాలలో చేరాలని అనుకునేవారు ఈ నెల 24వ తేదిలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు సెల్ : 8978344949 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.